RNI-TGBIL/25/A1275

ప్రజా తెలుగు శక్తి

www.prajatelugushakthi.com

TELUGU DAILY

TV15

A Voice Of Truth.....

సంపుటి (Volume) :01 సంచిక (Issue) :258 ఎడిటర్ : SDతాజ్ బాబా పేజిలు : 08, వెల. 5రూ/ బుధవారం-04- అక్టోబర్ - 2026

ఖరామ మందిరం విరాళాల చోరీ కేసును నీరుగార్చే ప్రయత్నం

సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలి

అయోధ్య రామ మందిరం విరాళాల చోరీపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర విచారణ జరపాలని కాంగ్రెస్ తరపున జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.



ఢిల్లి : అయోధ్య శ్రీరామ జన్మభూమి ఆలయానికి భక్తులు సమర్పించిన విరాళాల చోరీ కేసులో బీజేపీ నేతృత్వంలోని ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ మండిపడింది. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ పూర్తయిందని, 8 మందిపై ఛార్జ్ షీట్ దాఖలు చేశామని ప్రభుత్వం ప్రకటించడాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆలయ ట్రస్టులో కీలక బాధ్యతలు నిర్వహించిన ఉన్నతాధికారుల పాత్రను పరిశీలించకుండానే కేసును ముగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని, ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర, నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రోజు ఆయన ఎక్స్‌లో ఒక సుదీర్ఘ ప్స్ట పెట్టారు. పార్లమెంట్ స్పెషల్ సెషన్, నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. మిగతా..2లో

ఇరు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు తట్టుకుని నిలబడ్డాయ్



- భారత్‌తో సంబంధాల గురించి ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు చేశారు.
- ఇరు దేశాల సంబంధాలు కాలపరీక్షకు నిలబడ్డాయని తెలిపారు.

వందలాది చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి

- దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.
- పుణె మెట్రో ప్రాజెక్టు ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈకీలక వ్యాఖ్యలు చేశారు.



ఢిల్లి: మన దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు అవి ప్రధాన కేంద్రాలని ఆయన నొక్కి చెప్పారు. రూ.21,800 కోట్లతో నిర్మించిన పుణె మెట్రో ప్రాజెక్టును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. పింక్ లైన్ అని పిలిచే పూణె మెట్రో లైన్ 3ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన పట్టణాభివృద్ధి గురించి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా..2లో

హైదరాబాద్‌లో అమిత్ షాను కలిసిన చిరంజీవి, రామ్ చరణ్



- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చిరంజీవి, రామ్ చరణ్ భేటీ
- ఏఐ డీప్‌ఫేక్, మార్ఫింగ్ సమస్యపై అమిత్ షాకు వివరించిన వైనం
- కఠిన చట్టాలు తెస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్ షా హామీ
- ఈ అంశంపై లిఖితపూర్వక వినతిపత్రం ఇవ్వాలని చిరంజీవికి సూచన
- సమన్వయ బాధ్యతలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అప్పగింత

హైదరాబాద్ : కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సీఎం రేవంత్ సమీక్ష.. ముంపు భూములకు పరిహారంపై స్పష్టత

- తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం..
- ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు.



హైదరాబాద్: తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం.. ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాలు, ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని కీలక పత్రాలను ఆ రాష్ట్ర అధికారులకు అందజేయాలని రేవంత్ స్పష్టం చేశారు. అలాగే, ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. పరిహారం చెల్లింపుల కోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో మిగతా..2లో

కేసీఆర్ హయాంలో తెలంగాణ సాత్తును కొల్లగొట్టారు..

మంత్రి పొంగులేటి ధ్వజం



- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

ఖమ్మం జిల్లా, నవంబరు 3 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. వారి స్వార్థానికి, స్వలాభానికి రాష్ట్ర సొత్తును ఆ దొరలు కొల్లగొట్టి, ప్రజలను పేదవాళ్లుగా చేశారని ఆగ్రహించారు. (మంగళవారం) ఖమ్మం రూరల్ మండలం మిగతా..2లో

పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ కైవసం.. 13,875 ఓట్ల మెజారిటీతో భారీ గెలుపు



ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి దూసుకుపోతోంది. వైసీపీపై ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ కూటమి అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మున్సిపాలిటీలను సొంతం చేసుకున్న టీడీపీ.. తాజాగా పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకుంది.

కడప జిల్లా: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి దూసుకుపోతోంది. వైసీపీపై ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ కూటమి అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మున్సిపాలిటీలను సొంతం చేసుకున్న టీడీపీ.. తాజాగా పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకుంది. మిగతా..2లో

సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ



సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ డీజేపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాలు జరగకముందే అడ్డుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాగాళ్లకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

హైదరాబాద్, నవంబరు 3 : సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ డీజేపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాలు జరగకముందే అడ్డుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాగాళ్లకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈరోజు (మంగళవారం) 14 రాష్ట్రాల సైబర్ పోలీసు అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజేపీ కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో జరిగిన జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ సమావేశంలో మిగతా..2లో

తీరం దాటిన 'మురసు' తుపాను - కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు



- మురసు తుపాను ఒంగోలు సమీపంలో ఇవాళ ఉదయం తీరం దాటింది.
- ఈ క్రమంలో కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలుల వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

అమరావతి : రాష్ట్రాన్ని మురసు తుపాను వణికిస్తోంది. ఒంగోలు సమీపంలో ఇవాళ ఉదయం తీరం దాటింది. అలానే ఈ తీవ్ర తుపాను క్రమంగా బలహీనపడుతోంది. ఈ క్రమంలో కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలుల వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి.. ఇది సుపరిపాలనకు దక్కిన విజయం


- స్థానిక ఎన్నికల ఫలితాలపై స్పందించిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలనను చూసే ప్రజలు కూటమికి ఓటేశారని వెల్లడి
- రాజకీయాల కన్నా ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత అని ఉద్ఘాటన
- అమరావతి, పోలవరం పనులను వేగవంతం చేశామని వివరణ
- ప్రజలు మెచ్చే పాలన అందించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ



అమరావతి: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు స్పందించారు. వెలువడుతున్న ఫలితాల్లో అధికార కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా పయనిస్తోందని తెలిపారు. సాయంత్రానికి పూర్తిస్థాయి ఫలితాలు వెలువడి, మరింత స్పష్టత రానుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల ఫలితాలు తమ ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ఆయన అభివర్ణించారు. "మేం చేస్తున్న సుపరిపాలనను మెచ్చి, మా పనితీరును గమనించే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారు. 'గుడ్ పాలిటిక్స్, గుడ్ గవర్నెన్స్' అనేదే నా ప్రాధాన్యత. రాజకీయమా, ప్రజల సమస్యల పరిష్కారమా అంటే.. మిగతా..2లో

పిఠాపురం మున్సిపాలిటీలో జనసేన హవా..

ఒక స్థానంలో టీడీపీ రెబెల్ గెలుపు!



- పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఆధిక్యం
- ఇప్పటి వరకు వెలువడిన ఎనిమిది వార్డుల ఫలితాలు
- రెండు చోట్ల స్వతంత్ర అభ్యర్థుల గెలుపు

అమరావతి: పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో జనసేన సత్తా చాటుతోంది. మొత్తం 36 వార్డులకు గాను ఇప్పటి వరకు 8 వార్డుల్లో ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో జనసేన 4, టీడీపీ ఒక స్థానంలో జయకేతనం ఎగురవేశాయి. ఒక వార్డులో టీడీపీ రెబెల్ అభ్యర్థి గెలుపొందారు. రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ రెబెల్ అభ్యర్థి గెలుపు స్థానికంగా సంచలనంగా మారింది.

వార్డుల వారీగా విజేతల వివరాలు: మిగతా..2లో

మొదటి పేజ తరువాయి

పిఠాపురం మున్సిపాలిటీలో జనసేన హవా..

ఒక స్థానంలో టీడీపీ రెబెల్ గెలుపు!

1వ వార్డు - వజ్రపు వెన్నెల (స్వతంత్ర అభ్యర్థి)
2వ వార్డు - కామేశ్వరి (టీడీపీ)
3వ వార్డు - బొజ్జ వెంకటేశ్వరరావు (జనసేన)
5వ వార్డు - కొత్తపల్లి పద్మ (జనసేన)
6వ వార్డు - శిరీష (జనసేన)
7వ వార్డు - కరణం రుద్రయ్య (జనసేన)
8వ వార్డు - పాలికా పద్మరాణి (స్వతంత్ర అభ్యర్థి)
9వ వార్డు - మోర్తా చిన్నపండు (టీడీపీ రెబెల్).

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సీఎం రేవంత్ సమీక్ష..

ముంపు భూములకు పరిహారంపై స్పష్టత

అందుబాటులో ఉంచుతామని రేవంత్ స్పష్టం చేశారు. ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సర్వే నిర్వహించినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియకు అవసరమైన సహకారం అందించాలని, మహారాష్ట్ర అధికారులకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను ఆజ్ఞాపించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో అంతర్రాష్ట్ర సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తూ, మహారాష్ట్రతో చర్చలను నిరంతరం కొనసాగించాలని సీఎం సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై స్పష్టతతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో తుమ్మిడిహట్టి బ్యారేజ్ ప్రాజెక్టుకు సంబంధించి మహారాష్ట్రతో చర్చలు, ముంపు భూముల సర్వే, పరిహారం చెల్లింపు అంశాలు మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

హైదరాబాద్‌లో అమిత్ షాను

కలిసిన చిరంజీవి, రామ్ చరణ్

సోమవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన అమిత్ షాను, బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో వారు కలిశారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఓ తీవ్రమైన సమస్యను చిరంజీవి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సినీ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఏఐ టెక్నాలజీని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్, మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారని, దీనివల్ల కళాకారులు, ముఖ్యంగా నటీమణులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వివరించారు. టాలీవుడ్‌తో పాటు యావత్ భారత సినీ పరిశ్రమ తరఫున ఈ సమస్యపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. చిరంజీవి చెప్పిన విషయాలను అమిత్ షా సావధానంగా విన్నారు. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఆయన, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి కళాకారులు, మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై కఠినమైన మార్గదర్శకాలు, శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ విషయంపై పూర్తి వివరాలతో లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించాలని చిరంజీవికి అమిత్ షా సూచించారు. దీనికి సంబంధించిన సమన్వయ బాధ్యతలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి అప్పగించారు. హోంమంత్రి సానుకూలంగా స్పందించడంపై చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకునే చర్యలతో చిత్ర పరిశ్రమకు త్వరలోనే ఊరట లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ భేటీలో చిరంజీవి అమిత్ షాను శాలువాతో సత్కరించి, మెమొంటోను బహూకరించారు.

పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ కైవసం..

13,875 ఓట్ల మెజారిటీతో భారీ గెలుపు

13,875 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గీతాకుమారి ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీలను చిత్తు చేస్తూ ఆమె గెలుపొందారు. మొత్తం 40 వార్డుల్లో 34 చోట్ల టీడీపీ, 2 చోట్ల బీజేపీ, 3 చోట్ల వైసీపీ, 1 చోట జనసేన అభ్యర్థులు గెలుపొందారు. కాగా, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరడం చర్చనీయాంశంగా మారింది. దీంతో కూటమి శ్రేణులు స్థానికంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. మరోవైపు, కడప జిల్లాలో ఇప్పటికే బద్వేల్, రాజంపేట, రాయచోటి, మైదుకూరు మున్సిపాలిటీను టీడీపీ కైవసం చేసుకుంది. ఎర్రగుంట్ల మున్సిపాలిటీని బీజేపీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని కూటమి పార్టీల్లో ఉత్సాహం నెలకొంది. ఆయా ప్రాంతాల్లో నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

సైబర్ నేరాల నియంత్రణకు

జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ

డీజీపీ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర హోంశాఖ సమన్వయంతో ౹+జూదీ అధికారులు ఈ సమావేశం నిర్వహించారు.

ఆర్ఐఎల్ మార్కెట్ క్యాప్ రూ.1.8 లక్షల కోట్లు అప్

సైబర్ నేరం వ్యవస్థీకృత నేరంగా మారింది: డీజీపీ

14 రాష్ట్రాల నుంచి 45 మంది పోలీసు, దర్యాప్తు అధికారులు హాజరయ్యారు. ఈ భేటీలో జుణ, జదీ×, =దీ×, ఐశీ సహా 11 కేంద్ర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 24 శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో మాత్రం సైబర్ నేరాల ఫిర్యాదులు 3 శాతం తగ్గాయని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వివరించారు. ప్రధాని కార్యాలయం నిర్వహించిన గత రెండు సమీక్షల్లో తెలంగాణకు మొదటి స్థానం వచ్చిందని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ పనితీరును డీజీపీ సీవీ ఆనంద్ వివరించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరం ఇప్పుడు వ్యవస్థీకృత నేరంగా మారిందని తెలిపారు.

దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు అవసరం..

నేరం జరిగిన తర్వాత డబ్బు రికవరీ చేయడం కాదని.. నేరం జరగకముందే అడ్డుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరగాళ్లకు బాధితులు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు అందకుండా చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు అవసరమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సమావేశంలో వచ్చిన సిఫార్సులను ఢిల్లీకి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. సైబర్ నేరాల నివారణ, అంతర్రాష్ట్ర ముఠాలను కట్టడి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు.

మ్యూల్ బ్యాంకు ఖాతాలను నియంత్రించాలి..

ఏఐ ఆధారిత నేరాల గుర్తింపు, మ్యూల్ బ్యాంకు ఖాతాలను నియంత్రించాలని డీజీపీ సూచించారు. బ్యాంకులు, టెలికాం, డిజిటల్ వేదికల సమన్వయంతో ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరగాళ్లపై ఉమ్మడి అంతర్రాష్ట్ర ఆపరేషన్లు నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. నోడల్ అధికారులు, ప్రత్యేక ఎస్కలేషన్ ప్రోటోకాల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలపరిమితితో కూడిన కార్యాచరణ కోసం ఓ ప్రణాళికను రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

ఒకే వేదికపై ఎప్పుడూ నిరసనలంటే ఎలా?'

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పండుగల సీజన్‌లో నిరసనల పేరుతో ఒకే ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరికీ హక్కు ఉన్నప్పటికీ, వాటికి నిర్దిష్ట సమయంతోపాటు కాలపరిమితి ఉండాలని పేర్కొంది. రైతులు, జర్నలిస్టులు, ఇతర వర్గాల వారు కూడా తమ సమస్యలపై నిరసన తెలిపేందుకు అవకాశం ఉండాలని వ్యాఖ్యానించింది. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కొనసాగుతున్న ఆందోళనల వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వ్యాపార సంఘాలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా మంగళవారం నాడు న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సీఈసీకి వ్యతిరేకంగా, ఓట్ చోరీ ఆరోపణలపై ప్రతిపక్షాలు చేపట్టిన నిరసనల కారణంగా పండుగల సమయంలో వ్యాపారాలు నష్టపోతున్నాయని వ్యాపార సంఘాలు ఇటీవల కోర్టును ఆశ్రయించాయి. ఆందోళనలను నిలిపివేయాలని, పండుగల సీజన్‌లో నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరాయి. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది.

'ఒకే వేదికపై ఎల్లకాలం నిరసనలు ఎలా?'

విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక నిరసన కోసం కేటాయించిన ప్రాంతాన్ని ఎల్లకాలం ఒకే వర్గం ఆధీనంలో ఉంచుకోవడానికి వీల్లేదని అన్నారు. అలా అయితే ఇతర సమస్యలపై ఆందోళనలు చేయాలనుకునే రైతులు, జర్నలిస్టులు, ఇతర వర్గాలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే వాటికి నిర్దిష్ట సమయం, కాలపరిమితి ఉండాలని స్పష్టం చేశారు. నిరసనలకు అనుమతి ఇచ్చినంత మాత్రాన ఆ ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒక నిరసనకు కేటాయించిన సమయం ముగిసిన తర్వాత ఇతర వర్గాలకు కూడా ఆ ప్రాంతాన్ని వినియోగించుకునే అవకాశం ఉండాలని

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి.. ఇది సుపరిపాలనకు దక్కిన విజయం

మొదటి పేజ తరువాయి

నేను ఎప్పుడూ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అర్నబ్ తుపాను సమయంలో మూడు రోజుల పాటు రాత్రింబవళ్లు సహాయక చర్యల్లోనే నిమగ్నమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ.. "అనునిత్యం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికే పనిచేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇప్పటికే వెలిగొండ ద్వారా నీటిని అందించాం. అమరావతి పనులు పరుగులు పెట్టిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన రోడ్లను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని తెలిపారు. అయితే, అన్ని సమస్యలు



పరిష్కరించామని చెప్పడం లేదని, వారసత్వంగా వచ్చిన కొన్ని సమస్యలు ఇంకా ఉన్నాయని ఆయన అంగీకరించారు. ప్రజలకు సేవలందించే విషయంలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుంటామని హామీ ఇచ్చారు. కొందరు విమర్శలు చేస్తున్నా వాటిని పట్టించుకోకుండా ప్రజాసేవకే అంకితమయ్యామని చంద్రబాబు అన్నారు. "లబ్ధి పొందుతూ కూడా ఎగతాళి చేసేవారు ఉంటారు. కులాలు, మతాలు, మాకు ఓటు వేయని వారు అనే భేదాలు మేం చూడటం లేదు. అందరి కోసం పనిచేస్తున్నాం. ప్రజలు మెచ్చే పాలన అందించి, వారి ఇబ్బందులను దూరం చేయడమే మా లక్ష్యం" అని వివరించారు. ప్రజలు ఇదే విధంగా కూటమిని ఆశీర్వదించి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తీరం దాటిన 'మురసు' తుపాను - కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు

మొదటి పేజ తరువాయి

అప్రమత్తంగా ఉండాలని అధికారులను, ప్రజలను హెచ్చరించింది. సుమారు 7 గంటలపాటు 9 కిలోమీటర్ల వేగంతో తుపాను ముందుకు కదిలింది. ఉదయం మూడున్నర గంటల నుంచి ఐదున్నర గంటల మధ్య ఒంగోలు సమీపంలోని కొత్తపట్నం సమీపంలో తీరం దాటింది. నెల్లూరు - నర్సాపురం మధ్య ఒంగోలుకు సమీపంలో తీరాన్ని తాకిన ఈ తుపాను ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కి.మీ. వేగంతో గరిష్ఠంగా 120 కి.మీ. వేగంతో ఉరుములు, ఈదురుగాలులతో విరుచుకుపడింది. ప్రస్తుతం ఈ తుపాను దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతంలోనే ఉత్తర-వాయవ్య దిశగా పయనిస్తోంది. ఇవాళ ఉదయం మూడు గంటల సమయానికి తూర్పు దిశగా కేంద్రీకృతమై ఉంది. ఒంగోలుకు 30 కి.మీ, బాపట్లకు 40 కి.మీ, కావలికి 90 కి.మీ, మచిలీపట్నానికి 120 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. భూ ఉపరితలంతో రాపిడి, ఇతర వాతావరణ పరిస్థితుల కారణంగా తుపాను క్రమంగా బలహీనపడుతోంది. ఇవాళ సాయంత్రం 6 గంటలకు తుపాను మరింత బలహీనపడి తీవ్ర అల్పపీడనంగా మారుతుందని గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలి వీస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అలానే పశ్చిమ బంగాళాఖాతం, కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో దట్టమైన మేఘాలు అలుముకున్నాయి. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. రంగంలోకి విపత్తు నిర్వహణ బృందాలు : తీరం వెంట సముద్రపు అలలు సాధారణం కంటే 0.5 నుంచి 1.0 మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడుతున్నాయి. ఇవి క్రమంగా తగ్గుముఖం పడతాయని ఐఎండీ వెల్లడించింది. ఒంగోలులో గాలి వేగం గంటకు 19 నాటికల్ మైళ్లుగా నమోదైంది. కావలి, నెల్లూరు, బాపట్ల ప్రాంతాలలోనూ మార్పులు నమోదయ్యాయి. తుపాను తీరాన్ని దాటినప్పటికీ, వర్షాలు, ఈదురుగాలుల ప్రభావం కొనసాగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని అధికారులు సూచించారు. సహాయక చర్యల కోసం 24 విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగాయి. మురసు తుపాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో అత్యధికంగా 56.95 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 10,805 మంది పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణులను ముందస్తు జాగ్రత్తగా సమీప వైద్య కేంద్రాలకు తరలించారు. ప్రాథమిక లెక్కల ప్రకారం 30,661 హెక్టార్ల వరి, 21,474 హెక్టార్ల పత్తి, 605



హెక్టార్ల మొక్కజొన్న పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు విద్యుత్ శాఖ ప్రత్యేక బృందాల ఏర్పాటు చేశారు. సాగునీటి చెరువులు, రిజర్వాయర్లు, దిగువ ప్రాంతాల్లో వరద పరిస్థితులపై నిరంతర పర్యవేక్షిస్తున్నారు. తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన చెట్లు, నీటితో నిండిన రహదారులకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు. బలహీనమైన ఇళ్లు, పూరిళ్లు, రేకుల షెడ్లలో నివసించే వారు అధికారుల సూచనల మేరకు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ హయాంలో తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు.. మంత్రి పొంగులేటి

మొదటి పేజ తరువాయి

ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాం..

పొర్లు దండాలు పెట్టుకుంటూ ప్రతిపక్షాల నేతలు తమ ప్రభుత్వం గురించి విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రైతులు వరి సాగు వేస్తే ఉరే అన్నారని.. తమ ప్రభుత్వం అన్నదాతలు పండించిన పంటకు బోనస్ ఇచ్చి ఆదుకుందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదింటికి సంక్షేమ



కార్యక్రమాలను అందజేస్తోందని వెల్లడించారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. మళ్లీ మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తామని భరోసా కల్పించారు.

అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలి..

రాష్ట్రంలో 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. 120 సంవత్సరాల క్రితం భూముల సర్వేలు జరిగాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి అంగుళం సర్వే చేసి భూములు ఉన్న వారికి పూర్తి భరోసా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలని కలెక్టర్‌ను ఆదేశించామని అన్నారు. మ్యాపులతో కూడిన సర్వేతో ఆధార్ ఎలా ఉందో.. భూధార్ కూడా అలానే ఉండేలా ప్రతి భూస్వామికి ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

వందలాది చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి: ప్రధాని మోదీ పిలుపు

మొదటి పేజ తరువాయి

దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. "మన పట్టణాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదు. అవి దేశ ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలు. మనం వందలాది చిన్న పట్టణాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ దార్శనికతను మనస్సులో ఉంచుకునే ఈ ఏడాది అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ను ఆమోదించాం. ఈ ఫండ్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1 లక్ష కోట్ల నిధులను అందిస్తోంది. రానున్న సంవత్సరాల్లో దేశంలోని పట్టణాలకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే దీని లక్ష్యం. ఇందుకోసం స్థానిక సంస్థలు, ప్రైవేటు రంగానికి చెందిన సహచరులు ముందుకు రావాలని నేను కోరుతున్నాను. మనమందరం ఒక మిషన్ మోడ్ లో కలిసి పనిచేయాలి."

మెట్రోతో ప్రాంతాల మధ్య అనుసంధానం

కొత్తగా ప్రారంభించిన మెట్రో ప్రాజెక్టుల వల్ల పుణెలోని కొత్త, పాత ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "పుణె మెట్రోలో మరొక లైన్ ఈ రోజు ప్రారంభం కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. పదేళ్ల క్రితం, పుణెలో ఈ ప్రాజెక్టు మొదటి దశకు శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. హింజావాడి, శివాజీనగర్ మధ్య మెట్రో సేవలు ప్రారంభం కావడంతో, పుణెలోని ఒక ప్రధాన ఐటీ హబ్ కు ఇప్పుడు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ రోజు పనులు ప్రారంభమైన కొత్త లైన్ , పుణె పాత, కొత్త ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మరింత పటిష్టం చేస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

కీలక రంగాలకు కేంద్రంగా పుణె

భారతదేశం అభివృద్ధిలో పుణె పాత్రను హైలెట్ చేస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మహానగరం ఐటీ, ఆటోమోటివ్ , ఫార్మాస్యూటికల్స్ , స్టార్టప్ లు, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగాలకు కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. "ఈ రోజు పుణె నగరం వికసిత్ భారత్ శక్తిని చాటుతోంది. ఐటీ, ఆటోమోటివ్ , ఫార్మాస్యూటికల్స్ నుంచి స్టార్టప్స్, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగం వరకు అన్ని రంగాలకు కేంద్రంగా ఎదుగుతోంది. పుణె మన దేశ యువత కలలు, ఆకాంక్షల వేదిక. స్థానిక మెట్రో కనెక్టివిటీ బలోపేతం కావడం పుణె నగరాభివృద్ధికి సరికొత్త వేగాన్ని అందించనుంది" అని మోదీ అన్నారు.

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

మెట్రో లైన్ కోసం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య నమూనా (ప్రాా)ను అనుసరించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. "ఈ మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ-ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో నిర్మించారు. ఇది దేశ పురోగతిని మరింత వేగవంతం చేసే విజయవంతమైన నమూనా. మిత్రులారా, ఈ రోజు భారతదేశంలోని ప్రతి పౌరుడు, యువతీ యువకులు వికసిత్ భారత్ నిర్మాణానికి పూర్తి అంకిత భావంతో పనిచేస్తున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు.



మెట్రోలను భారీగా విస్తరించాం!

గడచిన 10-12 ఏళ్లలో భారతదేశ మెట్రో నెట్ వర్క్ విస్తరణ గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "2014లో 248 కి.మీ ఉన్న మెట్రో నెట్ వర్క్ ప్రస్తుతం దాదాపు 1,200 కి.మీ మేర పెరిగింది. 2014లో మెట్రో సేవలు కేవలం 5 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేవి. కానీ నేడు దేశవ్యాప్తంగా 26 నగరాల్లో మెట్రో నడుస్తోంది. ఇప్పుడు ప్రతిరోజూ కోటి మందికి పైగా ప్రజలు మెట్రోల్లో ప్రయాణిస్తున్నారు" అని మోదీ పేర్కొన్నారు. మోదీ ప్రారంభించిన ఈ పుణె మెట్రో లైన్- 'పింక్ లైన్ మాన్ , డిస్ట్రిక్ట్ కోర్ట్ మెట్రో స్టేషన్లను కలుపుతుంది. ఈ కారిడార్ హింజేవాడి ఐటీ హబ్ , శివాజీనగర్ మధ్య మెట్రో కనెక్టివిటీని అందిస్తుంది. దీని వల్ల రోజూ వేలాది మందికి ప్రయాణం మరింత సులువు అవుతుంది.

ఇరు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు తట్టుకుని నిలబడ్డాయ్


మొదటి పేజ తరువాయి

భారత్- రష్యా మధ్య ఉన్న సంబంధాలను బయటి శక్తులు మార్చలేవని రష్యా తెలిపింది. ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారుతున్నప్పటికీ ఇరు దేశాల సంబంధాలు కాల పరీక్షకు తట్టుకుని నిలబడ్డాయని పేర్కొంది. భారత్-రష్యా సంబంధాలు కేవలం కొన్ని దశాబ్దాల దౌత్య ఒప్పందాలకే పరిమితం కాలేదని, శతాబ్దాల నాటి ప్రజల మధ్య సంబంధాల్లో ఇవి బలంగా నాటుకుపోయాయని అభిప్రాయపడింది. ఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన రష్యన్ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి పెట్ర్ సిజోవ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

గాంధీ, టాల్‌స్టాయ్ లేఖల గురించి ప్రస్తావన

భారత్- రష్యాల సుదీర్ఘ చారిత్రక సంబంధానికి నిదర్శనంగా మహాత్మా గాంధీ, ప్రముఖ రష్యన్ రచయిత లియో టాల్‌స్టాయ్ మధ్య జరిగిన లేఖల మార్పిడిని ప్రస్తావించారు, ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి పెట్రో సిజోవ్. భారత జాతిపిత మహాత్మా గాంధీ టాల్‌స్టాయ్‌ను తన గురువుగా భావించేవారని అన్నారు. వీరిద్దరూ ఎప్పుడూ ప్రత్యక్షంగా కలుసుకోకపోయినా లేఖల ద్వారా ఎంతో అనుబంధాన్ని పంచుకున్నారని స్పష్టం చేశారు. ఇది ఇరు దేశాల మధ్య ఉన్న ప్రజల సంబంధాలకు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రష్యాలో ఇండియన్ సినిమాలకు, భారత్‌లో రష్యన్ బ్యాలెట్ నృత్యానికి ఉన్న ఆదరణ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో సాంస్కృతిక మార్పిడి ఎంత విడదీయరాని భాగమో తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు. రష్యా- భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఇండియాలో పలు సంగీత, కళాత్మక, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తమ దేశం యోచిస్తోందని వెల్లడించారు.

'మా సంస్కృతిని భారతీయ యువతకు పరిచయం చేస్తున్నాం'



ఇదిలా ఉండగా, భారత్‌లో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సతీమణి దయానా అలిపోవా సైతం ఇరు దేశాల సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారిక ప్రభుత్వ సంబంధాల కంటే సాంస్కృతిక దౌత్యం ప్రజలకు మరింత చేరువవుతుందని అభిప్రాయపడ్డారు. ఇది ఒకరితో ఒకరు నేరుగా కనెక్ట్ అయ్యే బంధాన్ని ఏర్పరుస్తుందని పేర్కొన్నారు. లైవ్ పెర్ఫార్మెన్స్‌ల ద్వారా భారతీయ యువతకు తమ సంస్కృతిని పరిచయం చేయడానికి రష్యా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భారతీయ యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఢిల్లీలోని పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని చెప్పారు.

అమెరికా సాయాన్ని కోరిన జెలెన్‌స్కీ

ఉక్రెయిన్‌లోని కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని రష్యా సోమవారం రాత్రి జరిపిన భారీ దాడుల్లో 29 మంది మరణించగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ క్రమంలో మాస్కో చర్యలను గమనించి, కీవ్ వైమానిక రక్షణకు మరింత మద్దతు పెంచాలని అమెరికాకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశారు. గగనతలాన్ని రక్షించుకోవడానికి ఉక్రెయిన్‌కు నిరంతర సహాయం అవసరమని అన్నారు. నిజాయతీ, విశ్వసనీయమైన ప్రక్రియ ద్వారా శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని అగ్రరాజ్యానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో జెలెన్‌స్కీ పోస్ట్ పెట్టారు. "సోమవారం రాత్రి ఉక్రెయిన్‌పై రష్యా 89 డ్రోన్లు, 17 బాలిస్టిక్ క్షిపణులు, 59 క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది. ప్రధానంగా పలు ప్రాంతాల్లోని విద్యుత్ కేంద్రాలు, సబ్‌స్టేషన్లతో సహా ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంది. దీంతో ఉక్రెయిన్‌లోని పలు నగరాలు, కమ్యూనిటీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. రష్యా దళాలు ఖార్కివ్‌లోని ఒక ఆస్పత్రిపై కూడా దాడి చేశాయి. ఈ దాడిలో 73 మంది గాయపడ్డారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రష్యా ఎప్పటిలాగే దుర్మార్గంగా దాడులు చేసింది. మృతులకు సంతాపం తెలియజేస్తున్నా. రష్యా నుంచి ఉక్రెయిన్‌కు క్షిపణి, డ్రోన్ దాడుల ముప్పు ఇంకా ఉంది. అమెరికా మధ్యంతర ఎన్నికల రోజున ఈ దాడులు జరగడం చాలా ముఖ్యమైన విషయం. వాషింగ్టన్ ఈ విషయాన్ని విస్మరించొద్దు. ఇలాంటి ఉగ్రవాదాన్ని అరికట్టాలి" అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.


ప్రజా తెలుగు శక్తి
TELUGU DAILY
బుధవారం-04- అక్టోబర్ - 2026

సంపాదకీయం

మైనారిటీవాదం అంటే మతవాదమా?

మైనారిటీ వాదం అంటే మైనారిటీలను వాళ్ల మత విశ్వాసాలతో పాటు దత్తత తీసుకుని చూడాలి అనేది ఒక ఎక్స్‌ట్రీమ్ అయితే, అసలు మైనారిటీల గురించి మాట్లాడడం అంటేనే వాళ్ల మతాలకు మద్దతు పలకడం అన్నది ఇంకో ఎక్స్‌ట్రీమ్. మన దేశంలో (రెలిజియస్) మైనారిటీ అన్న మాట సెకండ్ బిగ్గెస్ట్ మెజారిటీ మతమైన ఇస్లాం నుంచి చిన్న చిన్న మతాలైన జైన్, జొరాస్ట్రియన్ మతాల వరకూ వర్తిస్తుంది. ఈ దేశంలో మైనారిటీ మతాల పట్ల ఉండాల్సిన వైఖరిని సుస్పష్టంగా చూపించిన మొట్టమొదటి వ్యక్తి అంబేద్కర్. కాన్స్టిట్యూయెంట్ అసెంబ్లీలోకి అడుగుపెట్టడానికి అంబేద్కర్ 'ఆల్ ఇండియా ముస్లిం లీగ్' సహాయం తీసుకున్నాడు. అంతేకాదు, మహద్ సత్యాగ్రహం సమయంలో జరిగిన దాడుల్లో ఆయన మద్దతుదారులు అప్పట్లో ముస్లింల ఇళ్లల్లో ఆశ్రయం తీసుకున్నారు. కానీ అదే అంబేద్కర్ 'పాకిస్థాన్ అండ్ పార్టిషన్' అనే తన పుస్తకంలో ఇస్లాం గురించి రాయవలసి వచ్చినప్పుడు నిర్ద్వంద్వంగా ' (ఇస్లాం ప్రపంచవ్యాప్తంగా తిరోగామి మతంగానే ఉన్నది) అని రాశాడు. అంతేగాక, హిందూత్వంలో ఉన్న అవలక్షణాలు ఇస్లాంలో కూడా ఉన్నాయనీ, అదనంగా 'హిజాబ్' దురాచారం కూడా ఆ మతంలో ఉన్నదని మహిళా పక్షపాతిగా నిర్మొహమాటంగా వ్యాఖ్యానించాడు. మళ్లీ అదే అంబేద్కర్ 1931 మైనారిటీ ఒప్పందంలో ముస్లింల భద్రత కోసం తగిన రక్షణ ఉండాలని కోరాడు. అంబేద్కర్‌కు ఇస్లాం పొలిటికల్ ఐడియాలజీతో తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ, మైనారిటీ హక్కుల విషయానికొస్తే ఏమాత్రం వెనుకంజ వేయకుండా మద్దతు ఇచ్చాడు. మొన్న సౌదీలో బంగ్లాదేశ్‌కు చెందిన ఒక యువ జంటను అక్రమ సంబంధం ఉన్న జంటగా భావించి చంపేశారు (ఉరి తీశారో, పబ్లిక్‌గా తల నరికి చంపారో నిర్ధారించే ఋజువులు దొరకలేదు). మొదట ముద్దు పెట్టుకున్నందుకు చంపేశారని ఇస్లామోఫోబిక్, జియోనిస్ట్ సంస్థలు అబద్ధపు ప్రచారం చేశాయి. కానీ వాళ్లు మక్కాలో ఒక 'ఇండీసెంట్ యాక్ట్' (అశ్లీల చర్య)కు పాల్పడినందువల్ల శిక్షకు గురయ్యారని తేలింది. 'అది ఎంత అశ్లీలం' అన్నదానిపైన ఇస్లాంను ప్రచారం చేసే కొన్ని సోషల్ మీడియా అకౌంట్లు పలు కథనాలు వినిపించాయి. మొత్తం మీద ఆ జంట పవిత్రమైన దైవ సన్నిధిని అపవిత్రం చేసింది అన్నది సారాంశం. వారికి వేసిన శిక్ష ఇస్లామిక్ చట్టం ప్రకారం విధించినది. మనుషులు దేవుడిని అపవిత్రం చేయడం, అందుకని "తక్కువ అపవిత్రమైన" మనుషులెవరో బయల్దేరి వీళ్లను "ఎక్కువ అపవిత్రం"గా నిర్ధారించి చంపడం, తద్వారా దేవుడిని రక్షించడం... ఇదంతా ఏమిటో ఎవరికీ అర్థం కానిది. హమాస్ ఇజ్రాయెల్ మీద దాడి చేసి 800 మంది పౌరులను పొట్టనబెట్టుకుంటే, అందులో 40 మంది పిల్లలు, 300 మంది ఆడవాళ్లు కాగా... ఇజ్రాయెల్ ప్రతీకారంగా 70,000 మంది పౌరులను మట్టుబెట్టింది. ఈ డిస్‌ప్రొపోర్షనేట్ కిల్లింగ్‌ను ప్రపంచమంతా జెనోసైడ్ (జాతిపై హత్యాకాండ)గా వర్ణించింది. ఏ పేరుతో పిలిచినా ఇది విచక్షణారహితమైన ప్రతీకార చర్య, అందులో సందేహం లేదు. అయితే ఇక్కడ డిస్‌ప్రొపోర్షనేట్ పనిష్మెంట్ గురించి గగ్గోలు పెట్టే సెక్యులరిస్ట్ లిబరల్స్ నుంచి ఇప్పుడు అమాయకులను 'ఇండీసెంట్ యాక్ట్' పేరుతో తల నరికి/ ఉరి తీసి చంపేస్తుంటే కిక్కురుమన్న శబ్దం లేదు. దేవుడి పేరుతో మనిషిని బతికించాల్సిన మతం, చంపడం దాకా వస్తే అది మైనారిటీ అయినా, మెజారిటీ అయినా ఆ మత అంధ విశ్వాసాలను కచ్చితంగా వ్యతిరేకించాల్సిందే. అది ఇజ్రాయెల్ అయినా, పాలస్తీనా అయినా, భారత్ అయినా ఏ మినహాయింపు ఉండకూడదు. ఈ సందర్భంలో మన దేశంలో జరగని దానికి మనమెందుకు హైరానా పడాలి అని చాలామంది సెక్యులరిస్ట్ లిబరల్స్ ఒక సాంత్వన వెతుక్కుంటారు. అది కొంతవరకు నిజమే. అయితే, ఇజ్రాయెల్ పాలస్తీనా అంశం మీద ఇంచుమించు ప్రతి దేశంలోనూ ఒక రాజకీయ విభజన చోటు చేసుకుంది. ప్రపంచ మానవులుగా నేడు మనం మన దేశ లోటుపాట్లకు అతీతంగా ఏ ప్రాథమిక విలువల కోసం పోరాడుతున్నాం? అన్నది బలంగా చాటాల్సిన సందర్భంలో ఉన్నాం. దానర్థం ఈ దేశం నుంచి వెళ్లిపోయి, ఆ దేశంలో పోరాడాలి అని కాదు. ఒక 'ప్రాపంచిక స్వరం' వినిపించాల్సిన అవసరం ప్రతి బుద్ధిజీవికీ ఉంది. కానీ అఫ్ఘానిస్థాన్‌లో మతం పేరుతో అమ్మాయిలకు చదివే హక్కు లేదని చట్టం చేసినప్పుడు మార్క్సిస్టులు, లిబరల్ ఫెమినిస్టులు కనీస మద్దతుగా ఆ దేశపు మహిళల తరపున గొంతు విప్పలేదు. అక్కడి దేశ ప్రజలు ఎలాగూ తిరగబడలేరు. తిరగబడాలంటే వారికి బయటి నుంచి సామ్రాజ్యవాద కాంక్షతో వచ్చే మద్దతు తప్ప మరే ఇతర నైతిక మద్దతూ లేదు. ఈ రోజు మైనారిటీల తరఫున నిలబడటం అంటే మైనారిటీ మతాలను కూడా ఒడిలో పెట్టుకుని లాలించడంలా తయారైంది. ఏ మతమైనా వ్యక్తిని దాటి రాజకీయ పాలనను ప్రభావితం చేసే స్థాయికి వెళ్తే, అది ఎంత పరిపూర్ణ మతమైనా తిరోగమన సమాజాన్ని సృష్టించడం ఖాయం. అసలు అంత బలవంతుడైన దేవుడికి ప్రభుత్వ ఆలనా పాలనా ఎందుకు అవసరం? ప్రతి మతం వ్యక్తి విశ్వాసం మీదనే నిలబడాలి. ఆ వ్యక్తుల సామూహిక ఆధ్యాత్మిక సరిహద్దును దాటి వెళ్లకూడదు. ఈ బంగ్లాదేశ్ యువ జంట తప్పు చేసిందని ఒకేసారి ప్రాణాలు తీసేయడం, అది కూడా బంగ్లాదేశ్‌కు ఏ మాత్రం చెప్పకుండా చంపడం గర్హనీయమైన విషయం. ఒక ఆటవిక నీతి తరహాలో ఈ మనుషులను చంపారు. ఇందులో దేవుడు ఒక పావు మాత్రమే! ఈ సందర్భంలో అక్కడ ఉన్నది అమెరికా పౌరులు అయి ఉంటే అది ముస్లిమ్ అయినా, క్రిస్టియన్ అయినా, హిందువైనా సరే కళ్లకద్దుకుని దౌత్య రాయబారాలు జరిగేవి. చిన్న దేశాలకు అంత దౌత్యబలం ఉండదు. అటువంటి నిరాయుధులను, నిస్సహాయులను దారుణ స్థాయిలో చంపడం కిరాతకం! ఇది మానవ సమాజం మొత్తం తలదించుకోవాల్సిన సంఘటన.

ఆందోళనలు అనవసరం... ఇంధన భద్రతకు బలం!



ఏదైనా భారీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు చేపట్టినప్పుడు, దానివల్ల ప్రజల జీవితాలు, జీవనోపాధులు, పర్యావరణంపై పడే ప్రభావంపై తర్జనభర్జనలు జరగడం సర్వసాధారణం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా చింతలపూడి, రేచర్ల బ్లాకులలో ప్రతిపాదించిన భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్(యూసీజీ) ప్రాజెక్టు విషయంలోనూ అటువంటి చర్చే జరుగుతోంది. భూగర్భ జలాల భద్రత, ఉపరితల స్థిరత్వం, ప్రాజెక్టులో చట్టబద్ధమైన పారదర్శకతలపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. కానీ, ఇక్కడ భయసందేహాలకు ఎటువంటి శాస్త్రీయ ఆధారమూ లేదు. ఇంతకుముందు, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఝార్ఖండ్‌లోని కస్తా పశ్చిమ బ్లాక్‌లో చేపట్టిన యూసీజీ పైలట్ ప్రాజెక్టు విజయవంతం కావడం- ఏపీ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేయడంతో పాటు స్థానిక ఆందోళనలను పటాపంచలు చేస్తోంది. 'కేంద్ర బొగ్గుశాఖకు చెందిన 'నేషనల్ కోల్ గ్యాసిఫికేషన్ మిషన్' కింద ఝార్ఖండ్‌లోని కస్తా పశ్చిమ బ్లాక్‌లో బొగ్గును భూగర్భంలోనే గ్యాస్‌గా మార్చే ప్రాజెక్టును విజయవంతంగా చేపట్టారు. పరిశోధన-అభివృద్ధి మండలి అందించిన రూ.23.10 కోట్ల నిధులతో 'కోల్ ఇండియా' చేపట్టిన ఈ ప్రాజెక్టు విజయవంతమైంది. ఈసీఎల్, సీఎంపీడీఐ వంటి సంస్థలు, కెనడాకు చెందిన ఎర్గో ఎక్సర్జీ టెక్నాలజీస్ పాలుపంచుకున్న ఈ ప్రాజెక్టు... భారతదేశ సాంకేతిక సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తోంది. 10-12 చదరపు కిలోమీటర్ల బ్లాక్‌లో 25-30 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని చేపట్టారు. అక్కడ భూగర్భంలో, 200-450 మీటర్ల లోతులో సుమారు 88కోట్ల టన్నుల మేర బొగ్గు నిల్వలు ఉన్నాయి. వాటిని గ్యాస్‌గా మార్చి ఉపరితలానికి తీసుకురావడమే కస్తా ప్రాజెక్టు లక్ష్యం. నిరుడు మే నెలలో మొదటి దశ కింద ప్రాంతీయ సర్వే, కోర్ శాంప్లింగ్, భూగర్భ జలనిల్వల (హైడ్రోజియోలాజికల్) మోడలింగ్‌ను పూర్తిచేశారు. జూన్ 2025లో ప్రారంభమైన రెండో దశలో, కేంద్ర బొగ్గుశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో డైరెక్షనల్ ఇంజెక్షన్/ప్రొడక్షన్ డ్రిల్లింగ్, ఉపరితల పైపింగ్, రియల్-టైమ్ సబ్-సర్ఫేస్ టెలిమెట్రీ పనులను వేగవంతం చేశారు.

పొలాలు వందశాతం సురక్షితం...

కస్తా భూగర్భంలోని బొగ్గులో బూడిద శాతం చాలాఎక్కువగా... 30-42 శాతం ఉంటుంది. అక్కడ తవ్వితీసిన భూగర్భ నమూనాల విశ్లేషణలు- నియంత్రిత థర్మోకెమికల్ గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు పొరలు మూసుకుపోకుండా, బూడిద పేరుకుపోకుండా పరిశుభ్రమైన సింథసిస్ గ్యాస్(సిన్‌గ్యాస్)ను ఉత్పత్తి చేయవచ్చని నిర్ధారించాయి. గ్యాసిఫికేషన్ వల్ల భూగర్భ జలాలు కేవలం అంతర్గత పీడన కుహరం(తొర్ర) లోనికి మాత్రమే ప్రవహిస్తాయి. దీనివల్ల ఫినాల్స్ లేదా ఆర్గానిక్ ఉపఉత్పత్తులు ఉపరితలంలోని వ్యవసాయ బోరు బావుల్లోకి ప్రసరించే అవకాశం ఉండదు. బొగ్గు పొర పైన ఉన్న దట్టమైన ఇసుక రాయి ఉపరితలానికి స్థిరత్వాన్ని అందిస్తూ భూమి కుంగిపోకుండా చూస్తుందని కోర్ విశ్లేషణ నిరూపించింది. కాబట్టి, ప్రజల భూములు, పొలాలు సురక్షితంగానే ఉంటాయి. యూసీజీలో భాగంగా ఉపరితలంపై చిన్నపాటి బావులను తవ్వి, వాటి ద్వారా భూగర్భంలో వందల మీటర్ల లోతులో ఉన్న పరిశుభ్రమైన సిన్‌గ్యాస్‌ను మాత్రమే సేకరిస్తారు. కాబట్టి, ఇది సాంప్రదాయ ఓపెన్-కాస్ట్ మైనింగ్ మాదిరిగా పంట చేలను నాశనం చేయదు, భూసారాన్ని తొలగించదు, పంటలకు ఇబ్బంది కలిగించదు. ఉపరితల భూమిలో 90శాతం కంటే ఎక్కువ భాగం చెక్కుచెదరకుండానే ఉంటుంది. స్వచ్ఛంద ద్వివిధ భూవినియోగ లీజు ఒప్పందాల ద్వారా, స్థానిక రైతులు తమ వ్యవసాయ పనులను కొనసాగించవచ్చు. అయితే, ప్రతిపాదిత ఏపీ ప్రాజెక్టు విషయంలో అంతర్జాతీయ వైఫల్యాలను తప్పుగా ఉట్టంకిస్తుండటాన్ని ఇక్కడ గమనించాలి. ఆస్ట్రేలియాలోని చిన్చిల్లాలో 'లింక్ ఎనర్జీ ప్రాజెక్ట్' వంటివి లోతులేని ప్రాంతాల్లో చేపట్టడం వల్ల విఫలమయ్యాయి. వాటితో పోల్చడం వల్లే ఇక్కడ ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చిన్చిల్లాలో 150 మీటర్లకన్నా తక్కువ లోతులో, పలుచని రాతి పొరలు ఉన్నచోట కోల్ గ్యాసిఫికేషన్‌కు ప్రయత్నించడం వైఫల్యానికి దారితీసింది. కానీ, ఏపీ ప్రాజెక్ట్ ప్రాంతంలో బొగ్గు పొరలు 600-1000 మీటర్లకు పైగా లోతులో ఉన్నాయి. బొగ్గు నిక్షేపాలు సుమారు 400 మీటర్ల మందంలో దట్టమైన రాతి పొర కింద ఉన్నాయి. అంతటి లోతులోని భూగర్భ ద్రవాలు ఉపరితల తాగునీటి పొరల్లో కలవడం అసాధ్యం. పైలట్ ప్రాజెక్టు విజయం తర్వాత యూరియా, పెట్రో రసాయనాలు, మెథనాల్, హరిత హైడ్రోజన్ హబ్‌లకు కోట్ల విలువైన ముడిసరకు లభిస్తుంది. ఇది మొత్తం సమగ్ర ఆస్తి విలువను దాదాపు రెండు రెట్లు పెంచుతుంది. తద్వారా వెచ్చించే ప్రతి రూపాయికి రూ.1.80- రూ.2.10 విలువైన ఆస్తులు ఏర్పడతాయి. రాయల్టీలు, మైనింగ్ నిధుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గణనీయమైన మొత్తంలో ప్రత్యక్ష ఆదాయం లభిస్తుంది. దీనివల్ల వార్షిక ప్రాంతీయ తలసరి రాబడి ప్రస్తుత స్థాయి నుంచి రెండింతలు, అంతకుపైగా పెరిగే అవకాశాలున్నాయి. గ్రామీణ సంక్షేమం కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద, జీవితకాల పర్యావరణ పరిరక్షణ నిమిత్తం నిధులు కేటాయించడమూ తప్పనిసరి అవుతుంది.

స్థానిక యువతకు అవకాశాలు...

ప్రతిపాదిత భూగర్భ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టు(యూసీజీ) స్థానిక కుటుంబాలకు ఆర్థిక సాధికారతను అందిస్తుంది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 3,500 నుంచి 5,000 ఉద్యోగాలు, పూర్తి వాణిజ్య కార్యకలాపాల సమయంలో మరో 3వేల నుంచి 5వేల వరకు శాశ్వత ఉన్నత- సాంకేతిక ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. స్థానికంగా నైపుణ్యాభివృద్ధి అకాడమీలు ఏర్పడి యువతకు ప్రత్యేక శిక్షణను అందిస్తాయి. వార్షికంగా రూ.200 కోట్ల వరకు వేతనాల రూపంలో అందుతాయి. దీనివల్ల యువత ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. పరికరాల రవాణా, సరఫరా గొలుసు, గృహనిర్మాణం, రిటైల్ రంగాల్లో 20వేల నుంచి 35వేల పరోక్ష ఉపాధి అవకాశాలూ అందివస్తాయి. గ్రామీణ సూక్ష్మ ఆర్థిక వ్యవస్థలోకి ఏటా రూ.15కోట్ల నుంచి రూ.25కోట్లు వచ్చి చేరతాయి. చింతలపూడి, రేచర్ల బ్లాకుల్లోని లోతైన బొగ్గు నిల్వలను వినియోగంలోకి తేవడం వల్ల ప్రాంతీయ సామాజిక-ఆర్థిక పరిస్థితులు రూపాంతరం చెందుతాయి. విజయవంతమైన కస్తా జాతీయ పైలట్ ప్రాజెక్టుతో ఏలూరు ప్రాజెక్టును పోల్చిచూడటం ద్వారా అనవసర భయాలు, అనుమానాలను తొలగించుకోవచ్చు. స్థానికులు తమ భూమి, నీటి వనరులను సంరక్షించుకుంటూనే ప్రాంతీయ సమృద్ధిని అందించే పరిశుభ్రమైన ఇంధన పరివర్తనను ధైర్యంగా స్వీకరించవచ్చు.

ఆ తర్వాతే విస్తరణ

పైలట్ పరీక్షకు ముందే పూర్తిస్థాయి వాణిజ్య, సవివర ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్) కావాలనే డిమాండ్లు చట్టబద్ధమైన ప్రక్రియపై అవగాహన లేకపోవడం వల్లే వస్తున్నాయి. ప్రారంభంలో 30 ఎకరాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టినప్పుడు పూర్తిస్థాయి డీపీఆర్ సాధ్యం కాదు. క్షేత్రస్థాయిలో డేటా సేకరించిన తర్వాతే వాణిజ్య పరామితులు, భూగర్భ వివరాలు, సిన్‌గ్యాస్ ఉత్పత్తి వంటివి ఖరారవుతాయి. కేంద్ర ప్రభుత్వ అనుమతుల ప్రక్రియ ప్రకారం పూర్తి గనుల ప్రణాళికలు, సాంకేతిక-ఆర్థిక డీపీఆర్‌లు, చట్టబద్ధమైన పర్యావరణ అనుమతులు పైలట్ దశ తర్వాతే లభిస్తాయి. వంద శాతం సాంకేతిక భద్రత, భూగర్భ జలాలపై సున్నా ప్రభావం శాస్త్రీయంగా నిరూపితమైన అనంతరమే పూర్తిస్థాయిలో వాణిజ్య విస్తరణ జరుగుతుంది.

ప్రైవేట్ విద్యుత్‌కు.. హర్యానా అడ్డుకట్ట!



విద్యుత్ పంపిణీ రంగంలో ప్రైవేటీకరణకు పోటీ పేరుతో ద్వారాలు తెరవాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు బీజేపీ పాలిత హర్యానా ప్రభుత్వమే వెనక్కి తగ్గింది. ప్రైవేట్ సంస్థలకు ఇచ్చిన లైసెన్స్‌ను నిలిపివేయడానికి విద్యుత్ చట్టంలోని సెక్షన్ 108(1) ను ప్రయోగించడం వెనుక ప్రజా ప్రయోజ నాలు, ప్రభుత్వ డిస్కమ్‌ల ఆర్థిక మనుగడపై ఉన్న ఆందోళనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ పరి ణామం తెలంగాణ సహా దేశంలోని ఇతర రాష్ట్రాల విద్యుత్ రంగానికి ఎలాంటి సంకేతాలిస్తోంది? దేశ విద్యుత్ సంస్కరణల చరిత్రలో ఇదొక అనూహ్య మలుపు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ చట్ట సవరణల ప్రధాన ఉద్దేశం.. పంపిణీ రంగంలో ప్రైవేట్ సంస్థలకు దారులు తెరవడం, పోటీ పేరిట ఒకే ప్రాంతంలో పలు సంస్థలకు సమాంతర లైసెన్సులు కల్పించడం. అయితే, ఎవరి ప్రయోజనాల కోసమైతే ఈ విధానాన్ని తెస్తున్నారని ప్రచారం సాగుతోందో, అదే తరహా సంస్కరణను క్షేత్ర స్థాయిలో అమలుచేసే వేళ స్వయంగా బీజేపీ పాలిత హర్యానా ప్రభుత్వమే వెనక్కి తగ్గాల్సి వచ్చింది.

బీజేపీ పాలిత రాష్ట్రంలోనే బోణీ...

ప్రైవేట్ కంపెనీకి రెగ్యులేటరీ కమిషన్ ఇచ్చిన సమాంతర విద్యుత్ పంపిణీ లైసెన్స్‌ను తక్షణమే నిలిపి వేయాలంటూ ఏకంగా విద్యుత్ చట్టం-2003లోని 'సెక్షన్ 108(1)' అస్త్రాన్ని ప్రయోగించి హర్యానా సర్కారు సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామం యావత్ దేశవ్యాప్తంగా ప్రైవేటీకరణ ఆలోచనల్లో ఉన్న ప్రభుత్వాలకు, డిస్కమ్‌లకు ఒక బలమైన కనువిప్పు. గురుగ్రామ్, నూహ్ రెవెన్యూ జిల్లాల్లో ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థ దక్షిణ హర్యానా బిజిలీ విత్రన్ నిగమ్ లిమిటెడ్ విద్యుత్ సరఫరా చేస్తుండగా, 'ఎలెవన్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్' (ఈపీపీఎల్) అనే ప్రైవేట్ కంపెనీకి హర్యానా విద్యుత్ నియంత్రణ మండలి (హెచ్‌ఈఆర్సీ) అక్టోబర్ 19న సమాంతర లైసెన్స్ మంజూరు చేసింది. ఈ నిర్ణయం బయ టకు రావడమే ఆలస్యం.. విద్యుత్ ఉద్యోగ సంఘాలు, ఇంజనీర్లు, రైతులు, సామాన్య వినియోగదారుల్లో తీవ్ర అసంతృప్తి, ఆందోళనలు వెల్లువెత్తాయి. ప్రైవేటీకరణ వాస నలు గుప్పుమనగానే ప్రభుత్వానికి ముంచుకొస్తున్న రాజకీ య, ఆర్థిక ప్రమాదం స్పష్టంగా అర్థమైంది. దీంతో ముఖ్య మంత్రి ఆమోదంతో ఇంధన శాఖ రంగంలోకి దిగి, రాష్ట్రం లో ఎక్కడా ప్రైవేట్ సమాంతర లైసెన్సులను అనుమతించవద్దని ఈఆర్సీకి విధానపరమైన ఆదేశాలు జారీ చేసింది.

లాభసాటి వర్గాలకు విద్యుత్‌ని ఎత్తుకెళ్లిపోతే..

ఈ నిర్ణయం వెనుక హర్యానా ప్రభుత్వం ప్రస్తావించిన కారణాలు దేశంలోని డిస్కమ్‌ల వాస్తవ స్థితిగతులకు అద్దం పడుతున్నాయి. సదరు ప్రైవేట్ సంస్థకు మూలధన స్థిరత్వం, సాంకేతిక సామర్థ్యం, అందరికీ విద్యుత్ అందిం చే 'యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్' (యూఎస్ఓ) లేవని డిస్కమ్‌లు బలంగా వాదించాయి. సమాంతర లైసెన్స్ పొందే ప్రైవేట్ సంస్థలు అత్యధిక విద్యుత్ వాడుతూ, అధిక టారిఫ్ చెల్లించే వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులను మాత్రమే తమవైపు తిప్పుకుంటాయి (చెర్రీ-పికింగ్). ప్రభుత్వ డిస్కమ్‌ల రెవెన్యూలో సింహభాగం ఈ వర్గాల నుంచే వస్తుంది. ఆ ఆదాయంతోనే వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు, పేదలకు ప్రభుత్వం 'క్రాస్-సబ్సిడీ' ద్వారా చౌకగా విద్యుత్ అందించగలుగుతుంది. ప్రైవేట్ సంస్థలు లాభసాటి వర్గాలను ఎత్తుకెళ్లిపోతే, మిగిలేది నష్టదాయకమైన వ్యవసాయ, పేద కేటగిరీలే. ఫలితంగా ప్రభుత్వ డిస్కమ్‌లు దివాళా తీయడం ఖాయం. అంతే కాకుండా ఇప్పటికే చేసుకున్న దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏలు), ప్రభుత్వ నెట్‌వర్క్ ఉన్నప్పటికీ సమాంతరంగా ప్రైవేట్ నెట్‌వర్క్ పేరిట జరిగే వనరుల దుర్వినియోగం, నిరుపయోగ ఆస్తుల వ్యయం ప్రభుత్వ సంస్థలపైనే మోయలేని భారంగా మారతాయి.

ఇది తెలంగాణకు ముందస్తు కనువిప్పు..

ఇదే వాదనను దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని విద్యుత్ ఉద్యోగ సంఘాలు ఎన్నో ఏళ్లుగా వినిపిస్తున్నాయి. తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, గృహజ్యోతి పథకం సజావుగా సాగాలన్నా ప్రభుత్వ డిస్కమ్‌లు బలంగా ఉండటం అత్యంత ముఖ్యం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని మెట్రోపాలిటన్ ప్రాంతా ల్లోని ఐటీ, భారీ వాణిజ్య సంస్థల విద్యుత్ బిల్లుల ద్వారా వచ్చే ఆదాయమే గ్రామీణ ప్రాంతాలకు, రైతులకు ఇచ్చే రాయితీలకు దన్నుగా నిలుస్తోంది. ఒకవేళ ఇక్కడ కూడా సమాంతర లైసెన్సుల పేరిట ప్రైవేట్ ప్లేయర్లు అడుగుపెట్టి లాభసాటి కనెక్షన్లను ఎగరేసుకుపోతే, తెలంగాణలోనూ ప్రభుత్వ రంగ సంస్థల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. స్వతంత్ర వ్యవస్థగా వ్యవహరించే నియంత్రణ మండళ్ల (ఈఆర్సీ) నిర్ణయాలు ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు విశేష అధికారాలు ఉంటాయని హర్యానా చర్య నిరూపించింది.

ప్రైవేటీకరిస్తే.. సంస్కరణలు భ్రమే!

విద్యుత్ చట్టంలోని సెక్షన్ 108(1) కింద ప్రభుత్వ విధాన నిర్ణయాలకు ఈఆర్సీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేయడం ద్వారా ప్రజా ప్రయోజనాలే సర్వోన్నతమని చాటిచెప్పింది. విద్యుత్ పంపిణీ రంగాన్ని ప్రైవేటీకరిస్తే సంస్కరణలు వెల్లివిరుస్తాయనేది కేవలం భ్రమ మాత్రమేనని, క్షేత్రస్థాయిలో అది సామాన్యుడిపై మోయలేని భారాన్ని, వ్యవసాయ రంగానికి గొడ్డలిపెట్టును తెచ్చిపెడుతుందని హర్యానా పరిణామం తేటతెల్లం చేసింది. సంస్కరణల ముసుగులో ప్రభుత్వ డిస్కమ్‌లను నిర్వీర్యం చేసే విధానాలకు ఇది గట్టి హెచ్చరిక.

ఇది అప్రకటిత 'క్రాప్ హాలిడే' కాదా?



యాసంగి పంటల విషయంలో సర్కార్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ఆంతర్యం 'క్రాప్ హాలిడే' అనే అర్థమవుతున్నది. పంటలు వేయాలా వద్దా అనే స్పష్టమైన సమాచారం రైతులకు ఇవ్వకుండా ప్రభుత్వ పెద్దలు మాట దాటవేస్తున్నారు. విపక్షాలు క్రాప్ హాలిడే అనగానే 'అలాంటిదేమీ లేదు, ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించలేదు' అని సర్దుకున్న వ్యవసాయ మంత్రి.. ఒక నిర్దిష్టమైన పంటల విధానాన్ని మాత్రం ప్రకటించలేదు. వ్యవసాయశాఖ నుంచి జిల్లాల వారిగా, నేల, తేమ పరిస్థితుల వారీగా సాగురైతుల కోసం శాస్త్రీయ సమాచారం విడుదల కాలేదు. విపక్షాలు ప్రచారం చేస్తున్న క్రాప్ హాలిడే అనే మాటను నమ్మవద్దని చెప్పేందుకు సాగు మంత్రి హడావుడిగా ఏర్పాటు చేసిన సమావేశంలోనూ పంటల నిర్ణయాన్ని రైతులకే వదిలేస్తున్నట్టు మాట్లాడారు. ఎల్ నినో పరిస్థితులను వివరించేందుకు అక్టోబర్ 23 న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులతో జరిపిన ప్రత్యేక సమావేశంలో రబీలో పంటలకు చుక్క నీరు లభించదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 30 లక్షల పంపు సెట్లలో ఇప్పటికే 15 లక్షలు ఎండిపోయాయి. ప్రజలు నీరు, కరెంటు వాడకం విషయంలో కఠినమైన పొదుపు నిబంధనలు పాటించాలని సలహా ఇచ్చారు. నవంబర్ నుంచి వచ్చే ఫిబ్రవరి వరకు రైతులు వీటి విషయంలో ప్రభుత్వంపై ఎలాంటి ఆశలు పెట్టుకోవద్దని తేల్చిచెప్పారు. ఇదే విషయాన్ని ప్రజలకు సావధానంగా వివరించాలని పార్టీ నేతలకు సూచించారు. నీరు, కరెంటు దొరకదని ముఖ్యమంత్రి అంటే, మీకు తోచిన పంటలు వేసుకోండని వ్యవసాయ మంత్రి ఉచిత సలహా ఇచ్చారు. క్రాప్ హాలిడే అంటే ఇంతకన్నా ఇంకేమి ఉంటుంది? ఎల్ నినో ప్రభావం దుర్భిక్ష నివారణ చర్యలపై ప్రభుత్వం అక్టోబర్ 28న నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి ముఖ్యమంత్రి గైర్హాజరయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్రంలోని కరువు పరిస్థితులను పరిశీలించేందుకు ఓ నిపుణుల కమిటీ వేస్తామన్నారు. ఆ నివేదికను కేంద్రానికి పంపి సాయం కోరుతామన్నారు. ఇప్పటికే కరువు మీద పడి ప్రజలు అల్లాడుతుండగా ప్రభుత్వం మాత్రం ఇంకా కమిటీలు వేసే స్థాయిలోనే ఉన్నది. ఇంతటి కీలకమైన సమావేశం ముఖ్యమంత్రి లేకుండా ఎలాంటి పకడ్బందీ నిర్ణయాలు తీసుకోకుండా ముగిసిందని పత్రికల్లో వచ్చింది. కరువు నివారణ పట్ల ప్రభుత్వం హాలిడే తీసుకుందనడానికి ఇంకేం రుజువులు కావాలి? ప్రభుత్వం క్రాప్ హాలిడే నోటితో ప్రకటించకున్నా రాష్ట్రంలో రబీ పంట పరిస్థితులు హాలిడేనే తలపిస్తున్నాయి. నీరు, కరెంటు ఇవ్వం, వీటిపై ఆశ పడకుండా ఏదైనా పంటలు వేసుకోండి అంటే అర్థమేమిటి? ఈసారి చలికాలమే ఉండదని, భూమిపై వేడి మామూలు కన్నా ఎక్కువ ఉంటుందని చెప్తూ నష్టం రాకుండా జాగ్రత్త పడండని సాగుదారులకు చెబుతుంటే ప్రభుత్వ అలసత్వం తెలిసిపోతున్నది. తేమ అసలే లేని నేలపై విత్తనం మొలకెత్తదు. ఆరుతడి పంటలకైనా బావిలోంచి నీళ్లు కొన్ని అయినా రావాలి. భూతాపాన్ని నీటి లభ్యత కొరవడితే మోటర్లు కాలిపోతాయి. ఈ పరిస్థితి ఈ ఖరీఫ్‌లోనే రైతులు ఎదుర్కొన్నారు. నీరు, కరెంటు ఇవ్వలేని పరిస్థితుల్లో పంటకు సెలవు ప్రకటించి పండించుకునే అవకాశం ఉన్న రైతులకు తగిన సూచనలివ్వాలి. తుఫానులు, అల్పపీడనాల వల్ల జూలైలో, ఆ తర్వాత వర్షాలు జోరుగానే పడ్డాయి. మొత్తానికి ఈ సీజన్‌లో మన రాష్ట్రంలో వర్షపాత లోటు 17 శాతం మాత్రమే. ఇలాంటి లోట్లు గతంలో ఉన్నవే. 17% కన్నా ఎక్కువ లోటు వర్షం ఉన్నప్పుడు కూడా రైతులు రిజర్వాయర్లలో నిలువ ఉన్న నీళ్లతో మంచి పంటలు తీశారు. క్రాప్ హాలిడే అంటే జూలైలో పడిన వర్షపు నీళ్లు ఎటు వెళ్లాయి అనే ప్రశ్నకు జవాబు చెప్పవలసి వస్తుందని ప్రభుత్వం ముఖం చాటేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారంతో రాజకీయంగా వాడుకుంటున్నది. ఎల్ నినో వచ్చి కాంగ్రెస్ పాలనా డొల్లతనాన్ని బయటపెట్టింది. ప్రకృతి పరీక్షలు కాంగ్రెస్ సర్కార్ అసలు రంగు బయట పడింది. ప్రాజెక్టుల ద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టుకుంటే ఎల్ నినో ప్రభావం రాష్ట్ర ప్రజలపై తక్కువగా ఉండేది. కరువును ఎదుర్కొనేందుకు రూ. 2 వేల కోట్లతో ప్రణాళికలు అమలు చేసి ఉంటే, ఇప్పుడు రూ. 20 వేల కోట్ల పంట ఎండిపోయేది కాదు. క్రాప్ హాలిడే ప్రకటనే అవసరమయ్యేది కాదు. రబీ సంగతేమో గానీ ఇప్పటికే యాసంగి పంట 11.18 లక్షల ఎకరాల్లో పూర్తిగా ఎండిపోయిందని లెక్కలు చెప్తున్నాయి. ప్రభుత్వం అంచనా ప్రకారం రాష్ట్రంలోని సగం అనగా 320 మండలాల్లో ఎల్ నినో ప్రభావం ఉన్నది. వాటిలోని 120 లో కరువు తీవ్రత అధికంగా ఉన్నది. ఖరీఫ్‌లో రాష్ట్రంలోని 126 లక్షల ఎకరాల్లో నీటి కొరత వల్ల 30 % పంట మార్పిడి జరిగింది. 25 % మేరకు నేలలో సాగు చేపట్టలేదు. రబీలో సుమారు 64 లక్షల ఎకరాల్లో సాగు సాగదు. దానితో వ్యవసాయ కూలీలకు పని దొరుకదు. పశువుల గ్రాసం ఉండదు. పంట వేయక ఆదాయం కోల్పోయినవారి నష్టాన్ని కూడా లెక్కించాలి. ఇలాంటి ఎన్నో అత్యవసర పనుల పట్ల పట్టింపులేని ప్రభుత్వ వైఖరి

"నేటి సత్యం" వార్త కు అధికారుల స్పందన

(యస్.పి. మల్లికార్జున సాగర్).



కొల్లాపూర్, " దినపత్రిక లో "రోగాల నయం కొరకు వస్తే కొత్త రోగాలు అంటుకుంటున్నాయి" అంటు సోమవారం (2-11-2026) న వచ్చిన వార్త కు కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ సివిల్ వైద్యశాల ప్రధాన ద్వారం ముందు వర్షపు నీరు నిలిచి బురద మయం గా కావడం తమకు ఉన్న అనారోగ్య సమస్యలను రోగాలను నయం చేసుకునేందుకు చికిత్స కొరకు వస్తుంటే ఉన్న రోగాలు నయం కాకపోగా కొత్త రోగాలు వస్తున్నాయంటూ రోగులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూన్న సంఘటనలకు కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి వైద్యశాల ముందు నిలిచిన నీటిని మంగళవారం (3-11-2026) ఉదయం తొలగించి బురదమయం గా అయిన వైద్యశాల ప్రధాన ద్వారం ముందు రసాయన పొడులను తల్లి శుభ్ర పరిచారు.తాము ఎదుర్కొంటున్న సమస్యలను" నేటి సత్యం" దినపత్రిక ద్వారా వెలుగులోకి తేవడం దానికి వెంటనే కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టి కొల్లాపూర్ లోని ప్రభుత్వ వైద్యశాల ప్రధాన ద్వారం ముందును శుభ్ర పరచడం పట్ల వైద్యశాల కు వచ్చే రోగులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యను వెలుగులోకి తెచ్చి సమస్య పరిష్కారం కొరకు కృషి చేసిన" నేటి సత్యం" దినపత్రిక కు అలాగే తక్షణ చర్యలు చేపట్టి గుంతలను పూడి పించి రసాయన పొడులను చల్లిన కొల్లాపూర్ మున్సిపాలిటీ సిబ్బందికి, అందుకు సహకరించిన కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ కు వైద్యశాలల కు వచ్చే రోగులు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కుక్కలు బాబోయ్ కుక్కలు కరువకుండా కట్టడి చేయండి

(యస్.పి. మల్లికార్జున సాగర్).



కొల్లాపూర్, .కొల్లాపూర్ మున్సిపాలిటీ (అసెంబ్లీ నియోజకవర్గ) కేంద్రం లోని 18వ వార్డు లో వీధి కుక్కలు విపరీతం గా పెరిగిపోయి ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలగజేస్తున్నాయని వాటిని అరికట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కొల్లాపూర్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ పట పర్ల శ్రీదేవి గౌతమ్ గౌడ్ (కాంగ్రెస్) కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ కు, చైర్మన్ లకు విజ్ఞప్తి చేశారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ కేంద్రం లో మంగళవారం ఆమె మాట్లాడుతూ 18వ వార్డ్ లో వీధి కుక్కలు విపరీతం గా పెరిగి పోయాయని వీధిశు నకాల మూలం గా కాలనీ వాసులు, అటు గా వెళ్లే ద్విచక్ర వాహన చోదకులు అనేక ఇబ్బందులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. వీధులలో విచ్చల విడి గా తిరిగే కుక్కలు చేసే విపరీతమైన ధ్వని వాటి పోరాటాల మూలము గా వెలువడే భీకర శబ్దాలు కాలనీవాసులను భయభ్రాంతులకు చేస్తున్నాయని ఆమె అన్నారు. అంతే కాకుండా 18 వ వార్డులో వీధుల గుండా వెళ్లే ద్విచక్ర వాహనాల వెంట , ప్రయాణికుల వెంట స్కూలుకు వెళ్లే పసిపిల్లల వెంట పరిగెడుతూ వారిని కుక్కలు గాయపరుస్తున్నాయని కుక్కల నుండి తప్పించుకొని ప్రయత్నం లో వాహన దారులు వాహనాల నుండి కిందపడి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారని స్కూలుకు వెళ్లే చిన్నారులు కుక్కల నోటిగాట్లకు గురవుతున్నారని ఈ విషయాలను కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ అలాగే కొల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్లు గుర్తించి వీధుల్లో విచ్చల విడి గా తిరుగుతున్న కుక్కలను అరికట్టాలని, లేదంటే వీధుల్లో విచ్చల విడి గా తిరిగే కుక్కలను బంధించి ఊరు వెలుపల వదిలివేయాలని ప్రజలకు రక్షణ కల్పించాలని కొల్లాపూర్ మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ పటపర్ల శ్రీదేవి గౌతమ్ గౌడ్ (కాంగ్రెస్) కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ కు, చైర్మన్ కు 18వ వార్డు బాధిత ప్రజల తరఫున విజ్ఞప్తి చేశారు.

కొల్లాపూర్ లో టిఆర్ఎస్ ఆధ్వర్యం లో
పట్ట భద్రుల ఓటు నమోదు

(యస్.పి. మల్లికార్జున సాగర్).



కొల్లాపూర్, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం లోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయావరణలో టిఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పగిడాల శ్రావణి ముదిరాజ్ ఆధ్వర్యం లో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు మంగళవారం రోజు నిర్వహించారు.తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ కార్యాలయం లో కొల్లాపూర్ పట్టణం లో నిర్వహించిన పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం లో కొల్లాపూర్ తాలూకా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పగిడాల శ్రావణి ముదిరాజ్ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు జూపల్లి నాగేంద్రం పాల్గొని పట్టభద్రుల ఓటు నమోదును ప్రారంభిస్తూ పట్టభద్రుల నుండి సభ్యత్వ నమోదు పత్రాలను స్వీకరించారు.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లోని వివిధ గ్రామాలలోని పట్టభద్రులు పాల్గొని తమ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భం గా టిఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి పగిడాల శ్రావణి ముదిరాజ్ మాట్లాడుతూ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లోని ఎంతో మంది పట్టభద్రులు వేల సంఖ్యలో ఉన్న వారికి ఉద్యోగ ఉపాది లు పాలకులు ప్రభుత్వాలు కల్పించడం లేదని ఈ సందర్భం గా పట్టభద్రులు ఉద్యోగ ఉపాధిలు లేక తాము పడుతున్న కష్టాలను ఆర్థిక ఇబ్బందులను తమ దృష్టికి తీసుకువచ్చారని ఆమె అన్నారు.తమకు ఉద్యోగ ఉపాధి లు కల్పించని నేటి పాలకుల నిర్లక్ష్యాలకు తాము రాబోయే హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొల్లూరు ఆకాశ్ కు ఓట్లు వేసి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారని, అలాగే ఉద్యోగ ఉపాది లు కల్పించని ప్రభుత్వాల పాలకులకు ఆ పార్టీ అభ్యర్థులకు తగిన బుద్ధి చెబుతామని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లోని పట్టభద్రులు తమకు హామీ ఇచ్చినారని టిఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పగిడాల శ్రావణి ముదిరాజ్ తెలియజేశారు.పట్టభద్రుల ఓటు నమోదు కార్య క్రమం లో టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పగిడాల శ్రావణి ముదిరాజ్ తో పాటు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి నాగేంద్రం, నాగరాజు షేక్ వలి, పార్వతి తదితరులు పాల్గొన్నారు

మిత్రునికి అండగా నిలిచిన
పదవ తరగతి సహచర మిత్రులు.

(యస్.పి. మల్లికార్జున సాగర్).



కొల్లాపూర్, .చికిత్స పొందుతున్న మిత్రునికి ఆర్థిక సాయం చేసి నీకు మేమున్నాము మిత్రమా..! అధైర్య పడవద్దు తొందరగా కోలుకొని ఆరోగ్యవంతుడవై మాతో కలిసికట్టుగా తిరుగు మిత్రమా అంటూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిత్రునికి మనోధైర్యం ను కల్పించిన మిత్రుల స్నేహబంధ సంఘటన ఇది.కొల్లాపూర్ మండలం కుడికిల్ల గ్రామ నివాసి ఎస్. అర్జున్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడి కాలుకు సర్జరీ చేయించుకుని ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.ఈ విషయము ను తెలుసుకున్న కొల్లాపూర్ పట్టణం లోని గాంధీ స్మారకోనత ప్రభుత్వ పాఠశాలలో 2001,2002 బ్యాచ్ విద్యార్థులు చికిత్స పొందుతున్న మిత్రుని ఆరోగ్య వైద్య ఖర్చుల కొరకై కొంత మొత్తం నగదును జమ చేసి మిత్రునికి మంగళవారం రోజు అందజేసి తమ మిత్రత్వమును చాటుకున్నారు.అలాగే మిత్రుడు అర్జున్ పిల్లలు చదువుకోవడానికి కావలసిన ఆర్థిక సహాయాలను కూడా డిపాజిట్ చేసి మిత్రునికి మేమున్నామంటూ భరోసాను మనోధైర్యంను కల్పించారు.కొల్లాపూర్ పట్టణ కేంద్రం లోని గాంధీ స్మారకొన్నత ప్రభుత్వ పాఠశాల యందు 2001, 2002 పదవ తరగతి బ్యాచ్ క్లాస్మేట్ ల అనుబంధం ను అర్జున్ మిత్రులు తమ పాఠశాల తరగతి గదుల స్మృతులను గుర్తు చేసుకుంటూ, క్లాస్మేట్స్ లో ఎవరికి ఏ ఆపద జరిగిన అందరు స్వచ్ఛందం గా కలిసికట్టు గా తోచిన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మిత్రుల కుటుంబానికి అండగా నిలుస్తున్నాము అని అర్జున్ కు ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు తెలియజేశారు.ఇలా స్వచ్ఛందం గా ఒకరికి ఒకరు అండగా ఉండడం తో పాటు కొల్లాపూర్ లోనే ఒక మంచి పేరును సంపాదించుకున్న గాంధీ ప్రభుత్వ స్మార కొన్నత పాఠశాల 2001, 2002 బ్యాచ్ విద్యార్థులు ఇతరులకు ఆదర్శం గా నిలుస్తున్నారు.గాయపడిన అర్జున్ ఆరోగ్యం గా కోలుకునే వరకు మిత్రులందరం అండగా ఉంటామని, ధైర్యం గా ఉండాలని ఆర్థిక సాయం అందించిన మిత్రులు ఇటికల వెంకటేశ్ యాదవ్, కోన నరేష్,అవుట రాజశేఖర్, ఎం.డి. ఫిరోజ్ ఖాన్ , ఉపేందర్ రెడ్డి సుదర్శన్, బసవలింగం,జలకం నరేష్ లు అర్జున్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అర్జునుడు మనోధైర్యం ను కల్పించారు.

కురవి మండలంలో ఆర్టీఏ కొరడాబడి పిల్లల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు!

ఓవర్‌లోడ్ ఆటోలు సీజ్.. సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్యమహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా బడి పిల్లలను తరలించే ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాలు, పాఠశాల బస్సులపై రవాణా శాఖ అధికారులు వరుసగా రెండో రోజు తనిఖీలు కొనసాగిస్తున్నారు. కురవి మండల కేంద్రంలో వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) శంకర్ నాయక్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకుంటున్నారు.

ఓవర్‌లోడ్ వాహనాలు సీజ్

విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకొని వెళ్తున్న ఆటోలతో పాటు సరైన పత్రాలు లేని వాహనాలపై అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆర్‌సీ, ఎఫ్‌సీ, పర్మిట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్నారు. పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా వాహన యజమానులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు.

తల్లిదండ్రులకు విజ్ఞప్తి

తల్లిదండ్రులు తమ పిల్లలను ఓవర్‌లోడ్ ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాల్లో పాఠశాలలకు పంపించవద్దు. వాహనంలో పరిమితికి మించి పిల్లలను ఎక్కిస్తున్నారా? డ్రైవర్‌కు సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఉందా? వాహనానికి అవసరమైన పత్రాలు ఉన్నాయా? అనే విషయాలను పరిశీలించాలి. పిల్లలను సురక్షితంగా పాఠశాలకు పంపించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత.

పాఠశాలల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలి

పాఠశాలలకు విద్యార్థులను తీసుకువచ్చే ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాలు, ఇతర రవాణా వాహనాలకు అవసరమైన అన్ని పత్రాలు ఉన్నాయో లేదో యాజమాన్యాలు తప్పనిసరిగా తనిఖీ చేయాలి. డ్రైవర్లకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉందో లేదో నిర్ధారించుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాహనాలకే విద్యార్థులను తరలించే బాధ్యత అప్పగించాలి. విద్యార్థుల భద్రతను విస్మరించవద్దని సూచిస్తున్నారు.

వర్షాకాలంలో మరింత అప్రమత్తత అవసరం

వర్షాల సమయంలో కరకట్టలు, చెరువు కట్టలు, బురద రహదారులు, జారుడు మార్గాల్లో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షం కారణంగా టైర్లు జారిపోయే ప్రమాదం ఉంది. వాహనం అదుపు తప్పడం, బ్రేకులు సరిగా పనిచేయకపోవడం వంటి పరిస్థితులు ఎదురుకావచ్చు. ముఖ్యంగా బడి పిల్లలను తీసుకెళ్లే వాహనాల డ్రైవర్లు వేగాన్ని తగ్గించి, రహదారి పరిస్థితులను గమనిస్తూ ప్రయాణించాలి.ఈ ప్రత్యేక తనిఖీల కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, ఖాసీం, సుందర్‌లాల్ పాల్గొని వాహనాలను తనిఖీ చేస్తూ నిబంధనలపై అవగాహన కల్పించారు.విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా రవాణా నిబంధనలు పాటించాలని, తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, వాహన యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రవాణా శాఖ అధికారులు సూచిస్తున్నారు.

కామారెడ్డి మున్సిపాలిటీలో అవకతవకల ఆరోపణలు.. కలెక్టర్ సీరియస్!

మున్సిపాలిటీపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశం



కామారెడ్డి , కామారెడ్డి మున్సిపాలిటీలో అక్రమ వసూళ్లు, పాలనాపరమైన అవకతవకలు జరుగుతున్నాయంటూ ఇటీవల పలు దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తీవ్రంగా స్పందించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి నిర్దిష్ట గడువులోగా నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరిని ఆదేశించారు.మున్సిపాలిటీలోని పలు విభాగాల్లో జరుగుతున్న వ్యవహారాలపై విచారణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో టెండర్ల ప్రక్రియ, పారిశుద్ధ్య కార్మికుల నియామకాలు, హాజరు, వేతనాల చెల్లింపులు, సీసీ కెమెరాల ఏర్పాటు పనులు, వాటిలో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యంపై వచ్చిన ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.అలాగే పట్టణ ప్రణాళిక విభాగం జారీ చేసిన నోటీసులు, వాటిపై తీసుకున్న చర్యలు, మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, గణేష్ నిమజ్జనం కోసం కొనుగోలు చేసిన ఇనుప సామగ్రి వినియోగం, అనంతరం వాటి విక్రయానికి సంబంధించిన వివరాలను సైతం విచారణ పరిధిలోకి తీసుకురానున్నారు.మున్సిపల్ వాహనాల ఇంధన వినియోగం, వ్యాపార అనుమతుల జారీ, ఇంటి పన్నుల మదింపు ప్రక్రియ తదితర అంశాలపైనా అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను నిగ్గుతేల్చనున్నారు.

అక్రమ వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అందించే సేవల్లో అక్రమ వసూళ్లు, అవకతవకలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విచారణలో ఆరోపణలు రుజువైతే బాధ్యులైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మున్సిపల్ సేవల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, ప్రజలను బెదిరింపులకు గురిచేసినా సంబంధిత ఆధారాలతో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కార్యాలయంలో లేదా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయవచ్చని తెలిపారు.ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మున్సిపల్ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రచార బ్యానర్లు "ఫుల్"చార్జీల వసూలు "నిల్"


(యస్.పి. మల్లికార్జున సాగర్)



కొల్లాపూర్ మునిసిపాలిటి (అసెంబ్లీ నియోజకవర్గ) కేంద్రం లో ప్రచార బ్యానర్లు "ఫుల్ "... చార్జీల వసూల్ "నిల్" అన్నట్లు ఉన్నది అని కొల్లాపూర్ పురపాలిక ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం లో అటు అధికార పార్టీల నాయకులు , ఇటు ప్రైవేటు వ్యక్తులు వ్యాపార సంస్థలు తమ వ్యాపారాల కార్యకలాపాల ప్రచారాల కొరకు ఫుల్ సైజు బ్యానర్లను కొల్లాపూర్ పట్టణం లోని ప్రధాన రహదారుల కూడలిలో, డివైడర్లలో ఏర్పాటు చేసుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారు గానీ అట్టి బ్యానర్ల ప్రదర్శనకు కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోకుండా బ్యానర్ల ఏర్పాటు కు ఎలాంటి రుసుములు చార్జీలు కట్టడం లేదు అని వార్తలు వెలువడుతున్నాయి.కొల్లాపూర్ మున్సిపాలిటీకి ఆదాయము తెచ్చే ఓనరులైన ప్రచార బ్యానర్ల చార్జీల వసూలను ఎందుకొరకో కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు వసూలు చేయడం లేదని దీనితో కొల్లాపూర్ మున్సిపాలిటీ ఆదాయానికి" బ్రేక్" పడినట్లు అవుతున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు.కొల్లాపూర్ పట్టణం లోని ప్రధాన రహదారులపై దివండర్ లలో ఫుల్ సైజులో ఎవరికి వారు ప్రచార బ్యానర్లను అడ్డదిడ్డం గా కట్టుతుండడం వలన కొల్లాపూర్ పట్టణ ప్రధాన రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు అనేక ఇబ్బందులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.అయినా కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు కానీ రోడ్డు రవాణా శాఖ అధికారులు గానీ పోలీసులు కానీ అనుమతులు లేకుండా ప్రధాన రహదారులపై అడ్డదిడ్డం గా వెలుస్తున్న ఫుల్ సైజు ప్రచార బ్యానర్ల గురించి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.దీనితో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ఎవరికి వారు దోచిన విధము గా తమ ప్రచార బ్యానర్లను కొల్లాపూర్ మున్సిపాలిటీకి ఎలాంటి రుసుము ను చెల్లించకుండా అధికారుల నుండి తగిన ముందస్తు అనుమతులు తీసుకోకుండా ఇలా రోజుల తరబడి బ్యానర్లను ప్రధాన రహదారుల డివైడర్లలో ఏర్పాటు చేయడం మూలం గా వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబంధిత అధికారులు పట్టించు కొని ప్రధాన రహదారులపై ఇలా అడ్డం గా పెట్టిన బ్యానర్లను తొలగించాలని ముందు ముందు ఇతరులు ఎవరు కూడా ఇలా బ్యానర్లు రోడ్ల అడ్డము గా ఏర్పాటు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఒకవేళ బ్యానర్లు పెట్టుకోవాల్సి వస్తే అట్టి బ్యానర్లు ఎన్ని రోజులు పెడుతున్నారు ఎక్కడ పెడుతున్నారు అనేదానికి కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారుల ముందస్తుగా అనుమతులు తీసుకొని కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు తగిన చార్జీలు వసూలు చేసి కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కి దోహదపడాలని కొల్లాపూర్ పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్ని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన
పోచారం శ్రీనివాసరెడ్డి

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.. వైద్యాధికారులకు సూచన



నిజామాబాద్ ం ప్రతినిధి వర్ని మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలు, చికిత్స విధానంపై రోగులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.అనంతరం డీసీహెచ్ఓ శ్రీనివాస్ ప్రసాద్‌తో మాట్లాడి ఆసుపత్రిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది వివరాలు, అవసరమైన సిబ్బంది నియామకం, వైద్య పరికరాల సమకూర్పు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పోచారం శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

మైనారిటీల స్వయం ఉపాధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేయూత కటింగ్ మిషన్లు, జనరేటర్ కిట్ల పంపిణీ

మైనారిటీ సంక్షేమానికి పెద్దపీట.. అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి పరికరాలు అందజేత

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి.. లబ్ధిదారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచన

పేద మైనారిటీ కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం.. సంక్షేమ పథకాల అమలుకు కృషి

మైనారిటీ వర్గాల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం.. తొర్రూరులో ఉపాధి పరికరాల పంపిణీ..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య తొర్రూరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తురుకా కాశ సంక్షేమ సంఘానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కటింగ్ మిషన్లు, జనరేటర్ కిట్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు, జనరేటర్ కిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తిని అభివృద్ధి చేసుకోవాలని, ఆర్థికంగా ఎదుగుతూ కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. సంక్షేమ పథకాల అమలులో అర్హతే ప్రామాణికంగా తీసుకుంటూ నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.మైనారిటీ వర్గాల సంక్షేమం, మహిళల ఆర్థిక స్వావలంబన, పేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ప్రజల అభ్యున్నతికి నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రురు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, పట్టణ మండల అధ్యక్ష కార్యదర్శులు, వివిధ గ్రామ సర్పంచులు, మైనారిటీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

మహబూబాబాద్ జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలి

నవంబర్ 10 న కలెక్టరేట్ ముట్టడి

నవంబర్ 5 6 7 కరువు ప్రాంతాల పరిశీలన

సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి వెల్లడి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్యభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుల మరియు మండల కార్యదర్శులు సమావేశం నేడు 18 వ వార్డు కౌన్సిలర్ దేశపల్లి నవీన్ అధ్యక్షతన స్థానిక జిల్లా కార్యాలయం వీరభవన్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ మానుకోట జిల్లాను కరువు జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు కొన్ని మండలాలనే ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని కానీ జిల్లాలో ఉన్న అన్ని మండలాలతో పాటు జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కరువు ప్రాంతాలను పరిశీలించడానికి సిపిఐ బృందం నవంబర్ 5 6 7 లో జిల్లాలో పర్యటిస్తుందన్నారు ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతూ కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ నవంబర్ 10న జిల్లా కలెక్టరేట్ ముట్టడించబోతున్నట్టు బి విజయసారథి తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొనబోతున్నారని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు పంటలు చేతికొచ్చే సమయానికే కరువు వల్ల చేతికి రాకుండా పోయాయన్నారు ముఖ్యంగా చెరువులు ఎండిపోయి రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు కృత్రిమ బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని బియ్యం ధరను అదుపులో ఉంచాలని కరువు సమయంలో అధిక ధరలను నియంత్రించాలని తెలిపారు పశు సామాగ్రిని సరఫరా చేయాలని రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని రైతు రుణమాఫీ చేయాలని రైతులకు అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు ఈ సందర్భంగా కరువు ప్రాంతాలను రైతాంగ సమస్యలను తెలుసుకోవడానికి నవంబర్ 5 6 7 తేదీల్లో జిల్లాలో కరువు ప్రాంతాలను సిపిఐ బృందం పరిశీలించనున్నదని తెలిపారు వీటన్నిటినీ పరిశీలించిన తర్వాత నవంబర్ 10న మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించబోతున్నట్టు వేలాది మంది రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్ నేతలు పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న నెల్లూరు నాగేశ్వరరావు చొప్పరి శేఖర్ తండా సందీప్ బైసా స్వామి జంపాల వెంకన్న గంజి శేషాద్రి రెడ్డి బందు మహేందర్ మారగాని బాలకృష్ణ రవీందర్ సారిక శ్రీనివాస్

తొర్రూరు అభివృద్ధికి మరో మైలురాయి
ఆడిటోరియం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే..

ఆడిటోరియం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి.. అధికారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశం

నాణ్యతలో రాజీ వద్దు.. అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే.

ప్రజలకు అందుబాటులో ఆధునిక వసతులు.. ఆడిటోరియం పనులపై ఎమ్మెల్యే సమీక్ష



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్యతొర్రూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనులను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలపై సమీక్షించారు.ఆడిటోరియం నిర్మాణం పూర్తయితే పట్టణ ప్రజలకు, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా కార్యక్రమాలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఈ ఆడిటోరియం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.తొర్రూరు పట్టణ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు తెలిపారు.ఎమ్మెల్యే గారి వెంట.. మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, వార్డు కౌన్సిలర్లు సీనియర్ నాయకులు బాపు రెడ్డి, పెద్దగాని కళావతి సోమన్న, సంబంధిత అధికారులు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, తదితరులు, ఉన్నారు..

పీజీ లో స్పాట్ అడ్మిషన్ లు రండి .... చేరండి

(యస్.పి. మల్లికార్జున సాగర్).



కొల్లాపూర్, పాలమూరు విశ్వ విద్యాలయం పీజీ కేంద్రం, కొల్లాపూర్ లో 2026--27 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కి 2026 నవంబర్ 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడుతున్నాయి అని పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. అశోక్ కుమార్ పీజీలో చేరాలనుకునే విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం లోని పీజీ కళాశాల ఆవరణ లో మంగళవారం ఆయన మాట్లాడుతూ పీజీ చేయాలనుకునే ఆశావాహ విద్యార్థులు విద్యార్థినిలు అర్హత కలిగిన విద్యార్హత ధ్రువపత్రాలతో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని పీజీ కళాశాల కేంద్రాన్ని నేరు గా సంప్రదించి ప్రవేశాలు పొందాలని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. అశోక్ కుమార్ పీజీ చేయాలనుకునే విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. మరిన్ని వివరాలకు సంప్రదించండి 6309901035, 9440239539 లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కేంద్రం కొల్లాపూర్ ప్రిన్సిపాల్ తెలియజేశారు.

కొబ్బరి బొండాల మాటున పశువుల స్మగ్లింగ్!



మహబూబాబాద్ యాకయ్య పుష్ప సినిమా స్టైల్‌లో అక్రమ దందా.. మరిపెడ పోలీసుల తనిఖీల్లో గుట్టురట్టు!కొబ్బరి బొండాల మాటున ఎనిమిది పశువులు.. నంబర్ ప్లేట్ లేని ట్రాలీ.. కాళ్ళు, మెడకు తాళ్ల బంధనం!సినిమాల్లో చూపించే స్మగ్లింగ్ సన్నివేశాలను తలపించేలా పశువుల అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కొబ్బరి బొండాల మాటున పశువులను తరలిస్తున్నట్లు గుర్తించిన మరిపెడ పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసులు నమోదు చేశారు.మరిపెడ: మండలం రాత్రి వేళల్లో పోలీసుల కంటపడకుండా అక్రమ రవాణాకు తెరలేపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల వ్యవహారం మరిపెడ పోలీసుల తనిఖీల్లో బయటపడింది. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు నంబర్ ప్లేట్ లేని టాటా ట్రాలీ వాహనం అనుమానాస్పదంగా వెళ్తుండటాన్ని గుర్తించారు. వెంటనే వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా.. కొబ్బరి బొండాల మాటున ఎనిమిది పశువులు ఉన్నట్లు గుర్తించారు.వాటిలో ఆరు ఆవులు, రెండు కోడెగిత్తలు ఉన్నాయి. పశువుల కాళ్లు, మెడకు తాళ్లు కట్టి కదలలేని స్థితిలో తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో పశువులను రక్షించి, వాటికి పశువైద్యుల ద్వారా చికిత్స అందించారు.

అనకాపల్లి నుంచి హైదరాబాద్‌కు తరలింపు?

ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లికి చెందిన గొర్ల శివ, యలమచిలీ శివ, బంగారి లచ్చన్న అనే వ్యక్తులు పశువులను కొబ్బరి బొండాల మాటున హైదరాబాద్‌లోని కబేళాలకు తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. గత కొంతకాలంగా ఇదే తరహాలో రవాణా చేస్తున్నట్లు నిందితులు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు.


వాహనం సీజ్.. కేసులు నమోదు

ఈ ఘటనలో పశువులను తరలిస్తున్న టాటా ట్రాలీ వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. పశువుల అక్రమ రవాణా, పశువుల వధకు సంబంధించిన చట్టాల కింద నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పద వాహనాన్ని గుర్తించి తనిఖీ చేసిన మరిపెడ పోలీసుల చర్యతో పశువుల అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది.సినిమాల్లో స్మగ్లింగ్ సీన్లు చూస్తాం.. కానీ మూగజీవాలను ఇలా తాళ్లతో బంధించి తరలించే ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి!

మహబూబాబాద్‌లో ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు
1.4 కిలోల గంజాయి స్వాధీనం!


నాటుసారా విక్రయిస్తూ దొరికిన ఇద్దరు మహిళలు .

10 లీటర్ల నాటుసారా, 50 కిలోల నల్లబెల్లం, 20 కిలోల పటిక సీజ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య మహబూబాబాద్‌జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, నాటుసారా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిసరాలు, కురవి గేట్ సమీపంలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనంతారం రోడ్డులోని రైల్వే ట్రాక్ పక్కన చెట్ల పొదల్లో దాచిన 1.4 కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా కురవి మండలంలోని భాంగ్యా తండా, రాయిని పట్నం, ఇస్లావత్ తండా గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలపై దాడులు నిర్వహించగా ఇద్దరు మహిళలు నాటుసారాతో పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారా, 50 కిలోల నల్లబెల్లం, 20 కిలోల పటికను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేశారు.నాటుసారా కేసుల్లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను కురవి, బయ్యారం తహసీల్దార్ల ఎదుట హాజరుపరిచి బైండోవర్ చర్యలు చేపట్టారు.డిప్యూటీ కమిషనర్ దత్తురాజ్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ నవీన్ చంద్ర ఆదేశాల మేరకు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కరంచంద్ పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు. గంజాయి, నాటుసారా విక్రయాలు లేదా అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటివారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, ట్రైనీ ఎస్ఐ ధనలక్ష్మి, కానిస్టేబుళ్లు నాగరాజు, గోపి, జాన్ పాషా పాల్గొన్నారు.

బిజెపి మహా పాదయాత్ర.. పాల్గొన్న సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి, సునంద కృష్ణమూర్తి.



రామచంద్రపురం నవంబర్3..ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం. అరాచక వాదాన్ని అంతం చేద్దాం, లోకతంత్ర బచావో అరాచకత హటావో అని తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ రెండవ తారీకు నిర్వహించిన మహాపాదయాత్రకు ముఖ్య అతిథిగా హోమ్ శాఖ మంత్రివర్యులు శ్రీ అమిత్ షా గారు విచ్చేయడం జరిగింది, సర్కు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో విపక్షాలు చేపట్టిన ర్యాలీకి దీటుగా హైదరాబాద్ వేదికగా బీజేపీ ఈ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఎల్బీ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర ఎం జె మార్కెట్ వరకు సాగింది,సర్కు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో విపక్షాలు చేపట్టిన ర్యాలీకి దీటుగా హైదరాబాద్ వేదికగా బీజేపీ ఈ ర్యాలీ నిర్వహించింది. ఈ పాదయాత్ర అనంతరం నిర్వహించి బహిరంగ సభలో తెలంగాణలోని రేవంత్ సర్కార్‌తోపాటు ఇండియా కూటమిలోని పార్టీలపై విమర్శలు గుప్పించారు. ఎస్ఐఆర్, ఈవీఎంలపై చర్చకు సిద్ధమని విపక్షాలకు అమిత్ షా సవాల్ విసిరారు. ఈ మహా పాదయాత్ర మరియు సభలో హాజరు కావడం కొరకు సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారి ఆధ్వర్యంలో భారతి నగర్ డివిజన్ నుండి సంగారెడ్డి జిల్లా బిజెపి స్పోర్ట్స్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భారీ బి సంఖ్యలో బిజెపి కార్యకర్తలు మరియు ప్రజలు బస్సులో మియాపూర్ మెట్రో వరకు చేరుకొని అక్కడ నుంచి మెట్రోలో ప్రయాణించి మహా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ నుండి సునంద కృష్ణమూర్తి, అనిత, ఊర్మిళ, అంజలి మరియు తదితర బిజెపి కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మియాపూర్ 550 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనం కోసం కేటాయించాలి

ప్రజల నివాసాలకు పట్టాలు ఇవ్వాలి..

ప్రభుత్వ భూమిని అమ్మితే ప్రజా పోరాటాలు తప్పవు..

యంసిపిఐ (యు)రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి హెచ్చరిక..



శేరిలింగంపల్లి .. మియాపూర్ గ్రామ సర్వే నంబర్ 100,101 లలో కాలనీలలో నివాసాలు పోను మిగిలిన 550 ఎకరాల భూమిని ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించాలని,ప్రజల నివాసాలకు పట్టాలు ఇచ్చి చట్టబద్ధత చేయాలని, ప్రభుత్వ భూమిని అమ్మితే ప్రజా పోరాటాలు తప్పవని యంసిపిఐ (యు)రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇటీవల శేర్లింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామ సర్వే నంబర్ 100,101 లలోని 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ఇటీవల సుప్రీంకోర్టు వచ్చిన తీర్పు వెలుగులో రాష్ట్ర ప్రభుత్వం ఈ భూమి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చి ప్రజా పాలన సాగిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం వల్ల ఈ భూమిని అమ్మకూడదని ఇక్కడ నివాసాల వారికి ఇంటి పట్టాలి వాళ్ళని డిమాండ్ చేస్తూ మాంళ వారం రోజు 100,101 సర్వే నంబర్ లోని ప్రభుత్వ భూమిని స్టాలిన్ నగర్, ముజాఫర్ అహ్మద్ నగర్ నివాసాలను ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలు సందర్శించారు. తదనంతరం స్టాలిన్ నగర్, ముజాఫర్ అహ్మద్ నగర్ కాలనీ వాసులతో జరిగిన సమావేశంలో యంసిపిఐ (యు)రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి మాట్లాడుతూ.. మియాపూర్ గ్రామ పరిధిలోని 100, 101 సర్వే నంబర్లలో 550 ఎకరాల భూమితో పాటు అనేక సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు ఉన్నాయని నాలుగు దశాబ్దాల క్రితమే యంసిపిఐ (యు) ప్రభుత్వాలకు తెలియజేసిందని గుర్తు చేశారు. 1994లో అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శాసనసభ్యునిగా ఉన్న సమయంలోనే శాసనసభలలో మియాపూర్ తో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల కబ్జాలకు గురి అవుతున్న భూములపై చర్చపెట్టి ప్రభుత్వాలను నిలదీశారని గుర్తు చేశారు. ఆ సందర్భంలోనే 1996లో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ఈ భూముల నిజానిజాల కోసం త్రిసభ్య కమిషన్ వేసి ప్రజల ముందు నివేదించిందని ఆ నివేదికలో ఇది ముమ్మాటికీ ప్రభుత్వ భూమిని తేలడంతోటి మియాపూర్ ఈ భూములలో వారసుల ముసుగులో దొంగ దారిన అధికారులు స్థానిక గ్రామ పరిపాలకులు కుమ్మక్కై ప్రభుత్వ భూమిని పక్కదారి పట్టించి సొసైటీల పేరుతోటి మధ్యతరగతి కార్మిక వర్గాన్ని మోసం చేశారని ఆరోపించారు. మియాపూర్ లోని అనేక భూములతో పాటు ఈ 100, 101 సర్వే నెంబర్లలోని భూమి ప్రజలకు దక్కాలని ఆనాటి యంసిపిఐ(యు)ఉద్యమం తాండ్ర కుమార్ నాయకత్వంలో స్టాలిన్ నగర్, ముజాఫర్ అహ్మద్ నగర్ లను ఏర్పాటు చేసి ప్రజలకు నివాసాలు ఏర్పడటం జరిగిందని గుర్తు చేశారు. ప్రాంతంలో భూ బకాసురుల కబంధ హస్తాలలో చిక్కుకుపోయి అనేక ప్రభుత్వ భూమి లో అపార్ట్మెంట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారాలకబ్జాలకు గురి అయిందని భూమిని రక్షించడానికి యంసిపిఐ (యు) నాయకత్వం అనేక త్యాగాలు చేస్తూ జైలకు కేసులు పెట్టించుకోవడం జరిగిందని అనప్పటికీ ఇది పేదలకు ఇళ్ల స్థలాల కింద దక్కించాలని పోరాటాలు జరిగాయని ఇది రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని గత రాష్ట్ర ప్రభుత్వాల పాలనలాగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉంటే పేద ప్రజలకు న్యాయం జరగదని అన్నారు.ఆర్థిక వనరులను సమకూర్చడంతోనే సంక్షేమం జరిగితే ప్రజలకు ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయలేక ప్రభుత్వ భూములను అమ్మకాలు పెట్టడం జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములు ఆమ్మకం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం కాపాడాలని ప్రజల నివాసాలు నిలబెట్టడానికి కృషి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. మియాపూర్ 100,101 లలోని 550 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం అమ్మకూడదని ఈ భూమిలో స్టాలిన్ నగర్ ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీవాసుల నివాసాలకు ఇంటి పట్టాలు ఇచ్చి చట్టబద్ధత చేయాలని, మిగులు భూమిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని ప్రభుత్వ భూమిని అమ్మితే ప్రజా పోరాటాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల అమ్మకమే రాష్ట్ర ప్రభుత్వ పనిగా ఉందని ప్రజల ప్రయోజనాలు పక్కన పెట్టారని కార్యక్రమానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జి నరసింహారావు అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నారని అన్నాడు విద్యుత్ చార్జీలు పెంచడంతోపాటు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించారని హైటెక్ పాలనను అరిచేతుల్లో చూపుతున్నట్లు ఆనాడు ప్రజలను అణిచివేశారని ఈనాటి రేవంత్ రెడ్డి ఆయన శిష్యుడే కాబట్టి ప్రజలకు మేలు చేయలేని విధంగా ఆయన గుణగణాలు ఉన్నాయని ప్రభుత్వ భూముల జోలికి వస్తే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు జే.వి చలపతిరావు గారు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఇక్కడ నివాసాలు ఉంటున్న పేద ప్రజల పట్ల కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా త్యాగాల పూరితంగా పోరాటాలు చేసిందని ఆ పోరాటాలు మరిచిన గత ప్రభుత్వాలు ఏమి చేయలేకపోయాయని ఈనాడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్పి హక్కులు సాధించుకుంటారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల ద్వారా ఆదాయాన్ని తీయాలని వారి ప్రయోజనాల కోసం వినియోగించి ఇక్కడ నివాసాలకు చట్టబద్ధత చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హన్మేష్ మాట్లాడుతూ.. ఈ వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి రియల్ స్టేట్ వ్యాపారులకు వరం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ముందస్తుగానే భూమిని అమ్మేస్తున్నట్టు ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు విధానాన్ని ప్రకటించుకుందని హైదరాబాద్ మహానగరంలో ఈ భూమి రియల్ ఎస్టేట్ కబంధ హస్తాలకు వెళ్లకుండా ప్రజల అవసరాల కోసం వినియోగించాలని ఇక్కడ నివాసాలు ఉన్న కాలనీలలో ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఇండ్ల జోలికి రాష్ట్ర ప్రభుత్వం రాకూడదని అలా జరిగితే ప్రజలు పోరాటాలు చేయడానికి చైతన్యవంతులుగా ఉన్నారని అన్నారు. ఎస్ యుసిఐ(సి)రాష్ట్ర కమిటీ సభ్యులు జానీ పాషా మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టమని రెడ్ కార్పెట్ పరిచి మరి ఆహ్వానిస్తున్నారని అందుకే ఇలాంటి ప్రజలకు చెందవలసిన ఇలాంటి భూమిని పెట్టుబడిదారులకు దార దత్తం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అలాంటి జరిగితే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. యంసిపిఐ (యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, మోర్తాల చంద్రరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్యలు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.తుకారాం నాయక్, పానుగంటి నరసయ్య, రవి,తిరుపతి,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు అంగడి పుష్ప, తాండ్ర కళావతి,కర్ర దానయ్య ఇస్లావత్ దశరథ్ నాయక్,పల్లె మురళి, సిపిఎం రంగారెడ్డి జిల్లా నాయకులు సి శోభన్, కృష్ణ, జి శివాని,డి. శ్రీనివాసులు, మహేష్,ఎన్ నాగభూషణం, డీ.కే నారాయణ, సూర్తనా బేగం,రజియా బేగం,ఎం రాణి, ఎన్ గణేష్,కొడిపాక రాజు,యం. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా మోకాళ్లపై తెలంగాణ మొత్తం తిరిగిన బీజేపీ అధికారంలోకి రాదు.



హైదరాబాద్ నవంబర్ 3 మూడు కోట్ల మంది చోరబాటు దార్లు దేశంలోకి ప్రవేశిస్తుంటే 12 ఏళ్లుగా అమిత్ షా మౌనంగా ఎందుకున్నారు .ఓటరు జాబితాలో విదేశీయులు ఉన్నారంటే, హోంమంత్రి పదవికి అమిత్‌షా అనర్హులు .తక్షణమే రాజీనామా చేయాలి. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ దేశంలో మూడు కోట్ల మంది చొరబాటుదారుల ఓట్లను తొలగించామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించడం ఆయన అసమర్థతకు నిదర్శనమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత మంది చోరబాటు దార్లు దేశంలోకి ప్రవేశిస్తుంటే 12 ఏళ్లుగా హోంమంత్రిగా ఉన్న అమిత్ షా ఆ పదవికి అనర్హుడని నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.ఛాయాదేవి, జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ.టి. నరసింహామాట్లాడుతూ విదేశీయులు ఓటర్ల జాబితాలో ఉన్నారంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థించుకోవడం కాదని, నిజంగా విదేశీయుల ఓట్లు ఉంటే ఇప్పటివరకు ఎంతమందిని గుర్తించారు? ఎంతమంది పేర్లను తొలగించారు? ఏయే రాష్ట్రాల్లో ఎంతమంది చొరబాటుదారులను గుర్తించారు? అనే వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైన వారందరినీ విదేశీయులుగా చిత్రీకరించి రాజకీయ లబ్ది పొందాలని చూడటం ప్రజాస్వామ్యానికి సరిపోదు అన్నారు.

దేశ సంపదను కొద్ది మంది చేతుల్లో పెడుతున్న బిజెపి

బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ల చేతుల్లో కేంద్రీకరిస్తోందని, ప్రజల ఆస్తులుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు, విదేశీ సంస్థలకు అప్పగిస్తోందని విమర్శించారు. దేశ సంపదలో 90శాతం కొద్దిమంది చేతుల్లోనే ఉండగా, 90 శాతం ప్రజలకు కేవలం 10 శాతం సంపద మాత్రమే దక్కుతోందని పేర్కొన్నారు. ప్రపంచ కుబేరుల జాబితాలో భారతీయులు అగ్రస్థానాల్లో ఉండటం దేశంలోని సంపద అసమానతలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజలకు చెందాల్సిన సంపద ప్రజలకే చేరాలని స్పష్టం చేశారు.ఐడిబిఐ బ్యాంకును సుమారు రూ.52 వేల కోట్లకు విక్రయించే ప్రయత్నాలను ప్రస్తావిస్తూ, దేశ ప్రజల ఆస్తులను ఇతరుల చేతుల్లో పెట్టే విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన కేంద్రం వాటిని కెనడా దేశానికి చెందిన ఫెయిర్ ఫ్రాన్స్ సంస్థకు విక్రయించేందుకు ఎందుకు ఉత్సాహం చూపుతోందని ప్రశ్నించారు.

బిజెపి పాలనలో ప్రజలకు ఒరిగిది ఏమి లేదు.

విద్వేషాలు సృష్టించడం మరియు కార్పొరేట్ ప్రయోజనాలే బిజెపి పాలనలో ప్రధాన అజెండాగా మారాయని విమర్శించారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్షాలు మొదటి నుంచీ పోరాడుతున్నాయని, ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఎనిమిది మంది ఎంపిలు ఉన్నప్పటికీ బిజెపి నిర్వహించిన సభకు ఆశించిన స్పందన రాలేదని, ప్రజల్లో ఆ పార్టీ పట్ల ఆదరణ తగ్గుతోందని అన్నారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు గోదీ మీడియా ద్వారా ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. ప్రధాన మీడియాపై ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతోందని, యూట్యూబ్ ఛానళ్ల ద్వారా ప్రత్యామ్నాయ సమాచారాన్ని ప్రజలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో ఇంకా మూడేళ్ల పాలనా కాలం ఉన్నందున మోదీ, అమిత్ షాలు ఇప్పటికైనా ప్రజా సమస్యలు, దేశ భద్రత, ఆర్థిక సమానత్వంపై దృష్టి సారించాలని హితవు పలికారు. లేదంటే బిజెపి ప్రభుత్వంపై ప్రజల్లో మొదలైన వ్యతిరేకత మరింత తీవ్రమై రాజకీయ తిరుగుబాటుగా మారుతుందని ఈటీ నరసింహా హెచ్చరించారు.

ఏలెనోవా ప్రభావంతో లెనోవో ఎండిన పంటలను పరిశీలిస్తున్న సిపిఐ బృందం



మల్కాజిగిరి నవంబర్ 3 భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాలోని, షామీర్పేట మండల కేంద్రంలో, ఎల్నిన్నో ప్రభావం వల్ల క్షేత్రస్థాయి పంటల నష్టం పై సమగ్ర పరిశీలన లో భాగంగా సిపిఐ మండల కార్యదర్శి డి.జి.నరేందర్ ప్రసాద్ అధ్యక్షతన పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్ బోస్ గారు జిల్లా కార్యదర్శి ఉమామహేష్ గారు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మెంబర్ డి.జి.సాయిలుగౌడ్ గారు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ గారు, మహిళా సమైక్య నాయకురాలు జె.లక్ష్మిగారు బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు,బాపు రాజుగారు కే.కృష్ణ గార్లు, యాప్రాల్ సిపిఐ మండల నాయకులు వై.వెంకటేష్ గారు, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రాజు రెడ్డి గారు, షామీర్పేట్ మండల నాయకులు దొంతర బైన భూమయ్య గారు, షామీర్పేట్ శాఖ కార్యదర్శి సోగాడ రమేష్ గారు, నరేంద్ర చారి గారు, స్వామి, చిరంజీవి గార్లు ఈ పర్యవేక్షణలో పాల్గొనడం జరిగింది.వి.ఎస్.బోస్ గారు షామీర్పేట్ రైతులను, మహిళా రైతులను, కవులు రైతులను కలిసి ఈ వరిపంట వల్ల కలిగిన పెట్టుబడి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళ కవులు రైతులు మేకల బాలమనిగారు, నర్ల బాలమణిగారు, శ్రీరాముల శ్రీశైలం, పెంజర్ల దానయ్య రైతులు, 11 ఎకరాలలో బీపీటీ, చింటూ, కావేరి, సూపర్ అమ్మోనియా రకాల వడ్లు పంటలకు సరిపడ నీరు వర్షపాతం లేని కారణంగా పంటలు ఎండి, దిగుబడి తగ్గే అవకాశం ఉందని ఆందోళనను, ఆవేదన వ్యక్తం చేశారు. సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ గారు మాట్లాడుతూ ప్రతి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, రైతులను ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించి, జాతీయ విపత్తుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. రైతులు నుండి పై వివరాలు సేకరించి మండల వ్యవసాయ అధికారి రమేష్ గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. రమేష్ గారు మాట్లాడుతూ అటామిక్ రైన్ ఫాల్ 30% కన్నా తక్కువ ఉంటే డ్రావుట్ గా సాంకేతికత ఆధారంగా పరిగణిస్తామన్నారు, ఈ క్రింది వివరాల ప్రకారం వరి-2800 ఎకరాలు జొన్న-100 ఎకరాలు ఉద్యానవన పంటలు, కూరగాయలు-580 ఎకరాలు పండ్ల తోటలు-1200 ఎకరాలుపత్తి 20 ఎకరాలలో షామీర్పేట మండలంలో సాగు చేస్తున్నారని తెలియజేశారు. ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారులకు రిపోర్ట్ ఇస్తామని తెలియజేశారు. అనంతరం వ్యవసాయదారుల సేవా సహకార సంఘం ఇన్చార్జి సీఈవో డి.రవీందర్ గారికి మరియు వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ గారికి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది.


వనపర్తి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి సిపిఐ డిమాండ్

నేడు వనపర్తి జిల్లాలో పర్యటించిన సిపిఐ బృందం



వనపర్తి నవంబర్ 3 జిల్లాలోని వనపర్తి , పానగల్ మండలాలలో పర్యటన ఎల్నీనో ప్రభావం వల్ల వర్షం , కాలువలు లేక రైతులకు తీవ్రమైన నష్టం అడుగంటిన భూగర్భ జలాలతో ఎండిన బోర్లు , బావులువరి మరియు ఇతర పంటలు సాగుచేసి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఅప్పు చేసి మరి సాగు చేశామన్న రైతన్నలు ఒక ఎకరానికి 30 నుండి 35వేల ఖర్చు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎగరానికి 30 వేల నష్టపరిహారం రైతులకు చెల్లించాలని సిపిఐ డిమాండ్ మూగజీవాలకు దొరకని పశుగ్రాసం గత సంవత్సరం క్వింటల్ సన్న బియ్యం ఐదు వేలుగా ఉండగా నేడు అదే సన్న బియ్యం ఎనిమిది నుండి తొమ్మిది వేల మధ్యలో ఉందన్న ప్రజలుగ్రామాలలో త్రాగునీరు మిషన్ భగీరథ ఆగిపోయిందన్న ఆయా గ్రామాల ప్రజలు ఇప్పుడే త్రాగునీరు కొరత ఏర్పడితే ఎండాకాలంలో ఏం తాగి బ్రతకాలని ప్రజల ఆవేదన రాబోయే రోజుల్లో త్రాగునీటి కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సిపిఐ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించి తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి తెలంగాణ ప్రజలను ఆదుకోవాలని సిపిఐ డిమాండ్ఎల్నినో ప్రభావంతో రోజు వారి కూలీల బతుకు అగమ్య గోచరంగా మారిందన్న సిపిఐ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి నెల కుటుంబానికి 15వేల రూపాయలను ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని సిపిఐ డిమాండ్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల ఒక్కరికి 15 కిలోల బియ్యం మరియు ఉప్పు , పప్పులను , కారం , పంచదార మంచి నూనె ఒంటి సరుకులను ప్రజలకు సరఫరా చేయాలని సిపిఐ డిమాండ్ . ఈ ఎల్నీనో ప్రజలపై పడకుండా గ్రామీణ హామీ ఉపాధి పథకం ద్వారా ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రజలకు వచ్చే సంవత్సరం జూన్ వరకు పని కల్పించాలని పనిచేసిన వారికి వ ప్రతివారం పైసలు అందే విధంగా చూడాలని సిపిఐ డిమాండ్ .

ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న సిపిఐ బృందం



కామారెడ్డి నవంబర్ 3 ఎండిపోయిన వరి పంట ను కామారెడ్డి జిల్లా పల్వంచ మండలం ఇస్సాయి పేట గ్రామం లో పరిశీలించి పంట దెబ్బతిన్న రైతులతో మాట్లాడి జరిగిన నష్టం వివరాలు తెలుసుకోవడం జరిగింది. పశ్యపద్మ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి దశరథ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి దేవయ్య, తెలంగాణ రాష్ట్ర సంఘం నాయకులు కే .రాజం, జోహార్ కృష్ణమూర్తి, ఉప్పు రాజయ్య, నరసయ్య, తెలుగోళ్ళ ఎల్లవా, సి దేవయ్య, దాసరి కమల రమేష్ , గ్రామ రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశ్యపద్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎండిపోయిన పొలాలను నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కామారెడ్డి జిల్లా ఇస్సాయి పేట గ్రామంలో ఎండిపోయిన పొలాలను చూడటానికి నమోదు చేసుకోవడానికి ఏ అధికారులు రాకపోవటం పట్ల రైతాంగం ఆందోళన చెందుతూ ఉంది. ఎండిపోయిన వరి పంటకు దగ్గర 30 వేల రూపాయలు ఇవ్వాలని, పత్తి పంటకు ఎకరాకి 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రబి అసలు పంట ు 20వేల రూపాయలు ఇవ్వాలని, నీటి వసతి ఉన్న చోటా రైతులు సాగు చేసే పంటలకు రైతు భరోసా ఇవ్వాలని, పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, మహిళా రైతులు సమ భావన సంఘాలలో తీసుకున్న రుణాలను వ్యవసాయానికి ఖర్చు పెట్టారు. ఈ రుణాలను కూడా రీషెడ్యూల్ చేయాలని, కౌలు రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ లలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో నుండి ఫీజు వసూలు చేయటం ఆపాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయలు నేతను ఇవ్వాలని, ఎన్నికల ముందు పాలకులు ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.వలస కార్మికులకు పట్టణాలకు ఇతర ప్రాంతాలకు పని కోసం వెళ్ళి న వ్యవసాయ కార్మికులను, ఇతరత్ర పనులు చేసుకునే కష్టజీవులకు చిన్న సన్నకారు రైతులకు పని కల్పించడానికి వారి జీవనోపాధి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 వస్తువులను రేషన్ కార్డు ఉన్న అందరికీ సరఫరా చేయాలని,

తక్షణమే భీమారం, సూర్యాపేట రోడ్డు నిర్మాణం చేయాలి

వాహనదారులారా జరభద్రం

ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నా పాలకులకు పట్టదా?

సూర్యాపేటభీమవరం రహదారిపై అడుగడుగునా ప్రమాదాలు.

పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలికావాలా?

తక్షణమే రహదారి పనులను నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు









ప్రజా తెలుగు శక్తిలినవంబర్ 03(మిర్యాలగూడ రూరల్) సూర్యాపేట,భీమారం రహదారి అధ్వానంగా మారి ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించినా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి దుస్థితిపై ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. సూర్యాపేట జిల్లా కేంద్రాన్ని మూడు నియోజకవర్గాలతో అనుసంధానించే కీలకమైన ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వాహనదారులు, రాత్రి సమయంలో వర్షాలు కురవడంతో గుంతలు కనపడక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినప్పటికీ రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణంపై పాలకులు కనీస శ్రద్ధ చూపకపోవడం దారుణమని మండిపడ్డారు. గుంతలమయంగా మారిన రహదారిపై ప్రయాణించాలంటే, వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి, నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి ఇదే జిల్లాకు చెందిన వారై ఉండి, కూడా జిల్లాలోని ప్రధాన రహదారుల దుస్థితిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ప్రాణాల కంటే పాలకులకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయా? ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన తర్వాతే స్పందిస్తారా? అంటూ నిలదీశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సూర్యాపేటభీమవరం రహదారిని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కందుల నాగిరెడ్డి, పెంటమల్ల సుకన్య , శీలం సైదులు,

ఎల్ నినో ప్రభావం పై నివారణ చర్యలు“

ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తక్షణమేముందస్తు చర్యలు చేపట్టాలి.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్)









ప్రజా తెలుగు శక్తి నవంబర్03 (మిర్యాలగూడ) మిర్యాలగూడ మండలం మరియు అడవిదేవులపల్లి మండలాల్లో నిర్వహించిన, సమావేశాల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మిర్యాలగూడనియోజకవర్గంలో రాబోయే ఎల్‌నినో ,ప్రభావం వల్ల తలెత్తే, వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగం, ప్రజల జీవన పరిస్థితులపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎల్‌నినో ప్రభావం నివారణ చర్యలుఅనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో ఎదురయ్యే వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని, తగ్గించేందుకు రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని, సాగునీరు, తాగునీటి లభ్యత, విద్యుత్ సరఫరా, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య శాఖల పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు సమిష్టిగా భాగస్వాములై పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

పల్నాటి యాదయ్య

కొందుర్గు నవంబర్ 3 బిసి హక్కుల సాధన సమితి కొందుర్గు జిల్లేడు చౌదరిగుడా మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం రామచంద్రపూర్ లో కాళపూరం బాల్ రాజ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య మాట్లాడుతు భారతదేశంలో 50శాతం ఉన్న బీసీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అని విమర్శించారు వెంటనే జన కులగణన చేపట్టి బీసీ లందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు షెడ్యూల్ జీఓ నెంబర్ 9ప్రకారం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి అని కోరారు కొన్ని కులాలకు నేటికీ కులవివక్ష అంటరానితనం ఉందన్నది అని ఆవేదన వ్యక్తం చేశారు బీసీలలో అట్టడుగు వర్గాలు సంచార జాతులు అనేకం ఉన్నాయని కూడు గూడు గుడ్డ సమాజంలో గౌరవం నోచుకోకపోవడం కడుసోచనీయమని అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిడిక్లరేషన్ బహిరంగ సభ పెట్టి బీసీల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి నేడు బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు ఇకనైనా ప్రభుత్వాలు 50 శాతం ఉన్న జనాభా ప్రాతిపదికన బీసీ లందరికీ తగిన ప్రాధాన్యత ఇచ్చి బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన మంత్రివర్గంలో బీసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం తోడుపాటి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాలను కోరారు లేనియెడల బీసీలు అందరూ ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై తిరగబాటు తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య సిపిఐ జిల్లేడు చౌదరిగుడా మండల కార్యదర్శి జిల్లెల వెంకటేష్, కొందుర్గు మండల కార్యదర్శి భాగళ నరసింహ పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది కొందుర్గు మండల అధ్యక్షులుగా సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు యాదమ్మ మండల ప్రధాన కార్యదర్శి భూపాల్ మండల సహాయ కార్యదర్శి ఎం మల్లేష్ కోశాధికారి సి సురేష్ జిల్లేడు చౌదరిగుడా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్ భాస్కర్ ప్రధాన కార్యదర్శిగా కాళ్ళ పురం బాలరాజు యాదవ్ ఉపాధ్యక్షులుగా యాదయ్య కార్యదర్శిగా వీరేశం కోశాధికారిగా కే మల్లేష్ తో పాటు మరో 11 మందిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటయ్య శంకరయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

సరికొత్త రికార్డు కరెంట్ బిల్లులు

జీరో దేశంలోనే తొలి 100% సోలార్ గ్రామం..!

గ్రామస్తులు తమ అవసరాల కోసం మిగిలిన అదనపు విద్యుత్తును విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌కు సరఫరా చేయడం ద్వారా ఆదాయాన్నిచ్చే శక్తి ఉత్పత్తిదారులుగా మారారు. 141 కుటుంబాలలో 93 కుటుంబాలు మొదటి రోజు నుండే సౌర విద్యుత్తును పొందాయి. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాకు చెందిన మారుమూల గ్రామం 'ఖైరా' దేశ చరిత్రలో ఒక సరికొత్త మైలురాయిని సాధించింది. 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' కింద వంద శాతం సోలార్ శక్తిని సాధించిన భారతదేశపు మొట్టమొదటి గ్రామంగా ఖైరా అవతరించింది. ఈ ప్యానెళ్లు అక్కడ నివసిస్తున్న 889 మంది నివాసితుల 282 కిలోవాట్ల విద్యుత్ అవసరాన్ని తీరుస్తున్నాయి. ఈ విప్లవాత్మక మార్పు కోసం గ్రామస్తులు ఎటువంటి ఆర్థిక భారం భరించాల్సి రాలేదు. కొంత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీల ద్వారా భరించగా, మిగిలిన మొత్తాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా చెల్లించారు.

తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలి



తక్షణం కరువు నివారణ నిధులు విడుదల చేయాలి

రుణాలను రీ షెడ్యూల్ చేయాలి- ఉపాధి పనులు చేపట్టాలి

నిత్యావసరాల బ్లాక్ మార్కెట్ను అరికట్టాలి

కూనంనేని డిమాండ్

కరువు ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన సిపిఐ బృందం

ఖమ్మం నవంబర్ 3 : తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కేవలం ప్రకటనతో సరిపుచ్చుకోకుండా తక్షణం కరువు నివారణ చర్యలకు నిధులు -విడుదల చేయాలని ఆయన కోరారు. మంగళవారం ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలంలో తనికెళ్ల, కొణిజర్ల తదితర కరువు ప్రభావిత మండలాల్లో సిపిఐ బృందం పర్యటించింది. సాగు చేయని పొలాలు, నీటికి నోచుకోని చెరువులను, అధిక ఉష్ణోగ్రతల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. పలు చోట్ల అడుగంటిన భూగర్భ జలాల స్థితిని తెలుసుకోవడంతో పాటు -రైతులను కరువు పరిస్థితిపై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనికెళ్లలో ఏర్పాటు చేసిన మీడియా -సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ తక్షణం రూ.25వేల కోట్లను కేంద్రం నిధులు విడుదల చేయాలని అప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కరువు పనులు కొనసాగించేందుకు తన వంతు నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. కరువుకు -సంబంధించి పరస్పర ఆరోపణలు చేయకుండా సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రకృతి విపత్తు కారణంగా ఏర్పడిన ఈ పరిస్థితిని అధిగమించేందుకు అన్ని పార్టీలు కృషి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఎల్సినో కారణంగా లోటు వర్షపాతం నమోదైందని చెరువులు, కుంటలకు నీరు చేరలేదని రైతులు వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు వేయకపోవడంతో సాగు విస్తీర్ణం తగ్గిందని కూనంనేని తెలిపారు. రాష్ట్రంలో గతేడాది ఖరీఫ్ 69.19 లక్షల ఎకరాలలో వరి సాగు చేస్తే ఈఏడాది 57.04 లక్షల ఎకరాలలో మాత్రమే వరి సాగు చేశారని అది కూడా దిగుబడి -పలు చోట్ల తగ్గుతుందన్నారు. ఒక వరి విస్తీర్ణమే 12.15 లక్షల ఎకరాలు తగ్గిందని ఈ దశలో పంటలు సాగు చేయని రైతులను కూడా ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కరువుపీడిత గ్రామల్లో పరిశీలన చేయాలని, పరిహారానికి తక్షణం చర్యలు చేపట్టాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. రుణాలను రీ షెడ్యూల్ చేయాలని రెండు లక్షల -రుణమాఫీ కానీ రైతుల రుణాలను ఇప్పుడు మాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత పరిస్థితుల రీత్యా తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. పంచాయతీలకు ప్రత్యేక కరువు నిధులను కేటాయించాలని విబి జీ రాంజీ పథకం ద్వారా పనులు చేపట్టడంతో పాటు పని దినాల సంఖ్యను పెంచాలన్నారు. కూలీ కూడా గిట్టుబాటు అయ్యేవిధంగా చూడాలన్నారు. పశుగ్రాసం కొరత రాకుండా చూడడంతో పాటు చిన్న, సన్నకారు రైతులకు -ఉపయోగపడేవిధంగా ఉపాధి పనులు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక -రూపొందించాలని, వరికి రూ. 30వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలు పరిహారంగా అందించాలని ఆయన కోరారు. నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెట్కు తరలించి ప్రజలపై భారాలు మోపుతున్నారని తక్షణం బ్లాక్ మార్కెట్ దారులపై చర్యలు తీసుకోవాలని, 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక దుకాణాల ద్వారా సరఫరా చేయాలన్నారు. ప్రస్తుత పంటలను కాపాడేందుకు నిరంతరాయంగా విద్యుత్ను అందించాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం -అధ్యక్షులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నాయకులు రవీంద్రబాబు, మిడికంటి వెంకటరెడ్డి, తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి గదల భాస్కర్ పాల్గొన్నారు.

రోజూ రూ.50 లక్షల వాటర్ తాగుతున్న నీతా అంబానీ? వైరల్ ఫొటో వెనుక అసలు నిజం ఇదే!







ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వాటర్ బాటిల్‌లో నీళ్లు తాగుతారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆ బాటిల్ ధర అక్షరాలా రూ.50 లక్షలు. ఇంతకీ ఈ వార్తలో నిజమెంత? ఆ వాటర్ ప్రత్యేకతలేంటి?

మనం సాధారణంగా బయటకు వెళ్ళినప్పుడు రూ.10 లేదా రూ.20 పెట్టి ఒక వాటర్ బాటిల్ కొంటాము. విలాసవంతమైన హోటళ్ళు రూ.100 వరకు వసూలు చేయవచ్చు. కానీ ఈ ప్రత్యేకమైన వాటర్ బాటిల్ ఖరీదు ఏకంగా వి60,000. ఇది భారత కరెన్సీలో సుమారు రూ.50 లక్షలకు సమానం. కానీ ఒక వాటర్ బాటిల్ ధర ఏకంగా రూ.50 లక్షలు ఉంటే ఆశ్చర్యపోవాల్సిందే.

ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ ఇలాంటి ఖరీదైన నీటినే తాగుతారంటూ కొన్నేళ్లుగా సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా నీతా అంబానీ చేతిలో గోల్డ్ కలర్‌లో వాటర్ బాటిల్‌తో కనిపించే ఫొటో ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతోంది. అయితే ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉందో తెలుసుకుంటే మీరే ఆశ్చర్యపోతారు.

ప్రపంచంలోనే ఖరీదైన వాటర్ బాటిల్

ఈ ప్రచారంలో కనిపిస్తున్న బాటిల్ పేరు 'ూఎనబ్బు ఎఅ జతీఅఝ్ఝశ్రీశ్రీశ్రీ ఎతీఅఎబ్ఝ్ఝ ఖ వీశీఎఅఘ్ఝశ్రీఱ్ఝఅఅ'. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వాటర్ బాటిళ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ ప్రత్యేక బాటిల్‌ను డిజైనర్ ఫెర్నాండో అల్టామిరానో రూపొందించారు. ఇటాలియన్ కళాకారుడు అమేడియో మొడిగ్లియాని కళాఖండాల స్ఫూర్తితో దీనికి ప్రత్యేకమైన డిజైన్‌ను అందించారు. ఈ వాటర్ బాటిల్‌పై 24 క్యారెట్ల బంగారంతో ప్రత్యేకమైన డిజైన్ ఉంటుంది.

2010లో మెక్సికోలో జరిగిన వేలంలో ఈ బాటిల్ సుమారు 60,000 అమెరికన్ డాలర్లకు అమ్ముడైంది. అప్పటి మారకపు విలువ ప్రకారం భారత కరెన్సీలో సుమారు రూ.44 లక్షలకు పైగా ఉంటుంది. ప్రస్తుతం మారకపు విలువను బట్టి దీని ధర రూ.50 లక్షలకు దగ్గరగా ఉండవచ్చు. ఈ రికార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కూడా గుర్తించింది.

ఈ నీటిలో బంగారం కూడా కలుపుతారా?

ఈ బాటిల్ గురించి మరో ఆసక్తికరమైన విషయం ఉంది. తయారీదారుల వివరాల ప్రకారం ఇందులో ఫిజీ, ఫ్రాన్స్ ప్రాంతాల సహజ నీటితో పాటు ఐస్‌లాండ్‌కు చెందిన గ్లేసియర్ నీటిని మిళితం చేస్తారు. అంతేకాదు, ఈ నీటిలో 24 క్యారెట్ల బంగారానికి సంబంధించిన సూక్ష్మ కణాలు కలుపుతారని ప్రచారం కూడా ఉంది. కొన్ని కథనాల్లో 5 మిల్లీగ్రాముల బంగారు రేణువులని పేర్కొన్నారు. అయితే ఈ నీరు తాగడం వల్ల చర్మం మెరుగుపడుతుందని, శరీరానికి అదనపు శక్తి వస్తుందని చేసే ప్రచారానికి బలమైన శాస్త్రీయ ఆధారాలు లేవు.

నీతా అంబానీ ఫొటోలో అసలు జరిగింది ఇదే

ఇప్పుడు అసలు విషయానికి వస్తే.. నీతా అంబానీ నిజంగానే ఈ రూ.50 లక్షల వాటర్ బాటిల్ ఉపయోగిస్తున్నారా? అనే ప్రశ్నకు నివేదికలు మాత్రం ఇది ఫేకే అని చెబుతున్నాయి. 2015 ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా నీతా అంబానీ నీళ్లు తాగుతున్న ఫొటోను కొందరు సోషల్ మీడియాలో షేర్ చేశారు. అయితే ఆ ఫొటోలో ఆమె చేతిలో ఉన్నది సాధారణ ప్లాస్టిక్ వాటర్ బాటిల్ మాత్రమే. ఆ తర్వాత కొందరు ఫొటోను ఎడిట్ చేసి, ఆమె చేతిలోని సాధారణ బాటిల్ స్థానంలో బంగారు రంగులో ఉన్న ఖరీదైన ూఎనబ్బు ఎఅ జతీఅఝ్ఝశ్రీశ్రీశ్రీ బాటిల్‌ను జోడించారు. ఈ మార్ఫింగ్ ఫొటోనే సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ చేశారు.

2021లో దీూఖీ, ఎష్ట్రవ ూబఅఅత్ కంపెనీలు ఈ ఫొటోపై ఫ్యాక్ట్‌చెక్ నిర్వహించాయి. వైరల్ ఫొటో ఎడిట్ చేసినదేనని, నీతా అంబానీ ఆ ఖరీదైన వాటర్ బాటిల్ ఉపయోగిస్తున్నారనే దానికి ఆధారాలు లేవని వెల్లడించాయి.

ప్రచారంలో నిజం ఏంటి?

ప్రపంచంలో రూ.45-50 లక్షల విలువైన ప్రత్యేక వాటర్ బాటిల్ ఉండటం నిజమే. దానిని వేలంలో సుమారు 60,000 డాలర్లకు విక్రయించడం కూడా వాస్తవమే. కానీ నీతా అంబానీ ప్రతిరోజూ అదే నీటిని తాగుతారనే ప్రచారానికి ఎలాంటి విశ్వసనీయ ఆధారాలు లేవు. కాబట్టి సోషల్ మీడియాలో కనిపించే ఫొటోలను

వారెవ్వా తొలి బుల్లెట్ ట్రైన్‌లో ఇన్ని సౌకర్యాలా..? ఈ ఫీచర్లు చూస్తే అబ్బురపడాల్సిందే



వచ్చే ఏడాదిలో దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ పరుగులు తీయనుంది. ఇప్పటికే బెంగళూరులో తొలి రైలు రూపుదిద్దుకుంటోంది. ఈ రైల్లో అత్యాధునిక ఫీచర్లు ఉండనున్నాయి. ఇప్పటివరకు ఏ ట్రైన్లో అందుబాటులోకి లేని మోడ్రన్ సౌకర్యాలు ఈ రైల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫీచర్ల గురించి తెలుసుకుంటే వారెవ్వా అనాల్సిందే.. దేశంలో ప్రారంభం కానున్న తొలి బుల్లెట్ ట్రైన్‌కు సంబంధించి ఆశ్చర్యపోయే విషయాలు బయటకొచ్చాయి. ఈ ట్రైన్‌లో ఉండే సౌకర్యాలు, స్పీడ్, ఇతర ఫీచర్ల వివరాలు తెలుసుకుంటే వారెవ్వా అనాల్సిందే. వచ్చే ఏడాదిలో ముంబై-అహ్మదాబాద్ మార్గంలో తొలి బుల్లెట్ ట్రైన్ పట్టాలెక్కనుంది. ఇప్పటికే పనులు శరవేగంగా జరుగుతుండగా.. తొలి బుల్లెట్ రైలు అనేక ప్రత్యేకతలను సంతరించుకోనుంది. బీ 28 లేదా బీ 28 అని పిలవబడే ఈ ట్రైన్‌లో మొత్తం 8 కోచ్‌లు ఉంటాయి. ఒకేసారి 557 మంది ఇందులో ప్రయాణించవచ్చు. గరిష్టంగా గంటకు 249 కిలోమీటర్ల వేగంత ఈ రైలు సర్వీసులు అందించనుంది.

బుల్లెట్ రైలు ప్రత్యేకతలు ఇవే..


ఇప్పటికే రైల్వేశాఖ బుల్లెట్ రైలు నమూనాలను విడుదల చేసింది. ప్రస్తుతం బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (బీఈఎమ్ఎల్) ప్లాంట్‌లో స్వదేశీ టెక్నాలజీతో తొలి బుల్లెట్ రైలు తయారుచేస్తున్నారు. ఇది భద్రతా పరీక్షల దశలో ఉంది. గరిష్టంగా గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యంతో దీనిని అభివృద్ధి చేస్తున్నారు. అయితే ఇది 240 కిలోమీటర్ల వేగంతో తిరగనుంది. ఏడు స్టాండర్డ్-క్లాస్ కోచ్‌లతో పాటు ఒక ఎగ్జిక్యూటివ్-క్లాస్ కోచ్ ఈ రైల్లో ఉంటాయి. ఇక రైలు మొత్తం వై-ఫై కనెక్టివిటీ కలిగి ఉండటంతో పాటు ఛార్జింగ్ పాయింట్లు, పెద్ద కిటికీలు, దివ్యాంగుల కోసం వారికి అనుకూలంగా ఉండే ప్రత్యేక టాయిలెట్లు,శారీరక వైకల్యం ఉన్న ప్రయాణికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

ఈ ఫీచర్లు చూస్తే వావ్ అనాల్సిందే..

తొలి బుల్లెట్ రైలు సెట్ పొడవు 202 మీటర్లు ఉంటుంది. నాలుగు మోటార్ కార్లు, నాలుగు ట్రైలర్ కార్లతో కూడిన 8 కోచ్‌లు ఉంటాయి. 3ఐ2 సీటింగ్‌తో ఏడు స్టాండర్డ్-క్లాస్ కోచ్‌లు. 2ఐ2 సీటింగ్‌తో ఒక ఎగ్జిక్యూటివ్-క్లాస్ కోచ్‌లు ఉంటాయి. ఇక ట్రైన్‌కు రెండు చివర్లలో డ్రైవర్ క్యాబ్‌లు ఉంటాయి. అలాగే గాజుతో లైటింగ్, లగేజీ ర్యాక్‌లు, వస్తువులు పెట్టుకునేందుకు ప్రత్యేక స్టోరేజ్ స్టాండ్‌లు, ప్రతి ప్రయాణీకునికి ప్రత్యేక పవర్ అవుట్‌లెట్‌లు అందుబాటులో ఉంటాయి. ఇక కోచ్ లోపల ఉండే ఎల్‌సిడి డిస్‌ప్లేలు ప్రాంతీయ భాషల్లో సమాచారం అందిస్తాయి. ఇక అత్యవసర పరిస్థితుల్లో సిబ్బందితో మాట్లాడేందుకు ప్రత్యేక ఎమర్జెన్సీ యూనిట్లు ఉంటాయి. అలాగే అత్యాధునిక బయో డైజెస్టర్ టాయిలెట్లు ఏర్పాటు చేయునున్నారు. హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ సౌకర్యాలు వీటిల్లో ఉంటాయి. దృష్టి లోపం ఉన్నవారికి బ్రెయిలీ సమాచార సంకేతాలు ఉంటాయి. ఇక వీల్ చైర్లకు అనుకూలంగా డోర్లు ఏర్పాటు చేస్తున్నారు. రీజనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీని ఈ బుల్లెట్ ట్రైన్‌లో ఉపయోగిస్తున్నారు. రైలు వేగం తగ్గినప్పుడు శక్తి వినియోగం దీని వల్ల తగ్గుతుంది.

వాట్సాప్‌లో మరో కొత్త ఫీచర్.. ఇక మీడియా షేరింగ్ మరింత సులభం!

గ్యాలరీలో వేలకొద్దీ ఫొటోలు ఉన్నప్పుడు కావలసిన ఫైల్‌ను మాత్రమే ఈజీగా షేర్ చేసేందుకు వాట్సాప్ కొత్త అప్డేట్‌ను రోల్ అవుట్ చేసింది.



వాట్సాప్‌లో మరో కొత్త ఫీచర్.. ఇక మీడియా షేరింగ్ మరింత సులభం!దిశ, ఫీచర్స్ : వాట్సాప్‌లో ఫొటోలు, వీడియోలు షేర్ చేయడం, స్టేటస్‌లు పెట్టుకోవడం ఈ రోజుల్లో చాలా కామన్ అయిపోయింది. గ్యాలరీలో వేలకొద్దీ ఫొటోలు ఉన్నప్పుడు, కావలసిన ఫైల్‌ను వెతకడానికి మాత్రం కాస్త సమయం పడుతుంది. కొన్నిసార్లు ఇబ్బందిగానూ అనిపిస్తుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టడానికి వాట్సాప్ ఒక అద్భుతమైన ఫీచర్‌ను పరిచయం చేస్తోంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్ల కోసం 'రీసెంట్ మీడియా సజెషన్స్' పేరిట కొత్త అప్‌డేట్ తీసుకొస్తోంది. దీన్ద్వారా చాట్ విండో ఓపెన్ చేయగానే ఫోన్ గ్యాలరీలోని తాజా ఫైల్స్ నేరుగా స్క్రీన్ పైకి వస్తాయి. ఏఐ రాతల్లో సీక్రెట్ కోడ్.. క్లౌడ్ వాటర్ మార్కింగ్ రహస్యమిదే!

క్షణాల్లో షేరింగ్.. సమయం ఆదా


బిజీ లైఫ్‌స్టైల్‌లో ప్రతీ సెకను విలువైనదే. ముఖ్యంగా ఇంటి బాధ్యతలు, ఆఫీస్ పనులు, పిల్లల ఫోటోలు, ఫ్యామిలీ ఈవెంట్స్ తాలూకు మెమొరీస్‌ను ఎప్పటికప్పుడు షేర్ చేయడంలో సమయం లేకపోవడంవల్ల చాలామంది ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారికి ఈ ఫీచర్ పెద్ద ఊరటనిస్తుందని నిపుణులు అంటున్నారు. ఎవరికైనా ఫొటో లేదా వీడియో పంపాలని చాట్ ఓపెన్ చేయగానే, గ్యాలరీలో నిమిషాలకొద్దీ వెతికే పని లేకుండా రీసెంట్ మీడియా సజెషన్స్ కింద కనిపిస్తాయి. కేవలం ఒక్క ట్యాప్‌తో వాటిని ఇట్టే ఫార్వార్డ్ చేయవచ్చు.భారతదేశపు తొలి మహిళా ప్రపంచ ఛాంపియన్..చరిత్ర సృష్టించిన రెజ్లర్ మనీషా భన్వాలా

డిజిటల్ జర్నీ.. మరింత ఈజీ..

సాంకేతికత మారుతున్న కొద్దీ మన డిజిటల్ కమ్యూనికేషన్ మరింత సులభంగా మారుతోంది. వాట్సాప్ తీసుకొచ్చిన ఈ లేటెస్ట్ 'రీసెంట్ మీడియా సజెషన్' ఫీచర్ యూజర్ల అనుభవాన్ని మరింత మెరుగుపరచడంలోకీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా సమయ ఆదా చేస్తుంది. క్షణాల్లో అప్డేట్స్ షేర్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. ఫీచర్ల పరంగా యూజర్ ఫ్రెండ్లీగా మారుతున్న వాట్సాప్, మన రోజువారీ జీవితంలోని కమ్యూనికేషన్‌ను మరింత వేగవంతం చేస్తోదనదంలో సందేహం లేదు. అయితే ఈ ఫీచర్‌ను వాట్సాప్ దశలవారీగా యూజర్లందరికీ అందుబాటులోకి తెస్తోంది. కాబట్టి ఒకేసారి అందరి ఫోన్లల్లో కనిపించకపోవచ్చు. కొంతమంది యూజర్లకు ఈ అప్‌డేట్ కనిపిస్తుండగా, రానున్న కొద్ది వారాల్లో మిగతా యూజర్లందరికీ క్రమంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. మీ వాట్సాప్ యాప్‌ను లేటెస్ట్ వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకుంటే ఈ ఫీచర్ మీకూ అందుబాటులోకి వస్తుంది. ఒకవేళ మీ ఫోన్ చాట్ విండోలో ఈ సజెషన్స్ కనిపించకపోతే, కొన్ని రోజులు వేచి చూడాల్సి ఉంటుంది.

ఏఐ రాతల్లో సీక్రెట్ కోడ్.. క్లౌడ్ వాటర్ మార్కింగ్ రహస్యమిదే!

ఏఐ ద్వారా క్రియేట్ చేసిన లేదా ఎడిట్ చేసిన టెక్స్ట్‌లో క్లౌడ్ ఒక సీక్రెట్ వాటర్‌మార్క్‌ను ఉంచుతుంది!



ఏఐ రాతల్లో సీక్రెట్ కోడ్.. క్లౌడ్ వాటర్ మార్కింగ్ రహస్యమిదే!దిశ, ఫీచర్స్ : ఒకప్పటితో పోలిస్తే ఏఐ అందుబాటులోకి వచ్చాక పనులన్నీ ఈజీ అవుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, క్రియేటర్లు ఈ టెక్నాలజీని ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు. ఆయా సంస్థలు తమ ప్రొడక్ట్స్ గురించిన వివరాలను వివిధ భాషల్లో రాసేందుకు, అలాగే మీడియా హౌస్‌లు కంటెంట్ క్రియేట్ చేసేందుకు ఏఐని ఉపయోగించుకుంటున్నాయి. అయితే ఇలా ఏఐ ద్వారా క్రియేట్ చేసిన లేదా ఎడిట్ చేసిన టెక్స్ట్‌లో క్లౌడ్ ఒక సీక్రెట్ వాటర్‌మార్క్‌ను ఉంచుతోందన్న విషయం మీకు తెలుసా? ముఖ్యంగా క్లౌడ్ ఎంచుకునే పదాలలో ఒక నిర్దిష్ట రహస్య విధానం ఉంటుందని, దానిని ప్రత్యేకమైన కీ సహాయంతో గుర్తించవచ్చునని నిపుణులు చెబుతున్నారు. వాట్సాప్‌లో మరో కొత్త ఫీచర్.. ఇక మీడియా షేరింగ్ మరింత సులభం!

మారుతున్న డిజిటల్ రూల్స్


యూరోపియన్ యూనియన్ తీసుకొచ్చిన కొత్త పారదర్శక నిబంధనల కారణంగా ఏఐ రంగంలో వేగంగా మార్పులు వస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే నవంబర్ 3 నుంచి పాత క్లౌడ్ మోడల్స్ కూడా ఈ వాటర్‌మార్కింగ్ విధానంలో చేరగా, నవంబర్ 7 నుంచి గ్రోక్ ఏపీఐ కూడా వాటర్‌మార్కింగ్‌ను ప్రారంభించనున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక ఓపెన్ ఏఐ ఇప్పటికే దీనిని అమలు చేస్తున్నాయి. అంటే ఇక నుంచి ఏఐ ద్వారా క్రియేట్ చేసిన కంటెంట్‌ను గుర్తించడం పెద్ద విషయం కాకపోవచ్చు అంటున్నారు నిపుణులు. డిజిటల్ కంటెంట్ భద్రతను, ఏఐ వినియోగంలో నిజాయితీని పెంచే దిశగా టెక్ దిగ్గజాలు ఈ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. భారతదేశపు తొలి మహిళా ప్రపంచ ఛాంపియన్..చరిత్ర సృష్టించిన రెజ్లర్ మనీషా భన్వాలా

క్రియేటర్లకు అలర్ట్..!

ఏఐ ద్వారా క్రియేట్ చేసే కంటెంట్ లేదా టెక్స్ట్‌లో రహస్య వాటర్‌మార్కింగ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రవేశ పెట్టినప్పటికీ ప్రస్తుతం ఇంకా పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి రాలేదు, అయితే ఇది అందుబాటులోకి వచ్చినా, టెక్స్ట్‌ను చూసి 'ఇది ఏఐ రాసింది' అని చూపించినంత మాత్రాన, అది పూర్తిగా తిరుగులేని సాక్ష్యం (100% ఎశీఅఎశ్రీబంఅజవ గానూ లీగల్‌గా పరిగణించరని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే.. కొన్నిసార్లు ఏఐ తప్పుగా గుర్తించే అవకాశం కూడా ఉంటుంది. మనుషులు సొంతంగా రాసిన టెక్స్ట్‌లో కూడా ఏఐ ఉపయోగించే కొన్ని పదాల కలయికలు అనుకోకుండా రావచ్చు. అలాంటప్పుడు డిటెక్టర్ సిస్టమ్ అది ఏఐ రాసిందేమోనని పొరబడ అవకాశం ఉంటుంది. కాబట్టి కంటెంట్ క్రియేషన్ కోసం ఏఐని ఉపయోగించుకునేవారు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

'రక్తం' బాగా పట్టడానికి ఏ పండ్లు తినాలి? - హిమోగ్లోబిన్ స్థాయిని పెంచే పండ్లు ఇవే!

ఐరన్, విటమిన్ సి ఎక్కువగా ఉండే పండ్లు - ఏ పండులో ఎలాంటి ప్రయోజనాలున్నాయి?



హిమోగ్లోబిన్ స్థాయి తక్కువైతే అలసట, నీరసం ఆవహిస్తాయి. మిమ్మల్ని శక్తిహీనంగా మార్చేస్తాయి. శరీరమంతటా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లడంలో హిమోగ్లోబిన్ సహాయపడుతుంది కాబట్టి, మొత్తం ఆరోగ్యం కోసం దాని స్థాయిలను ఆరోగ్యకరంగా ఉంచుకోవడం చాలా అవసరం. ఐరన్ అధికంగా ఉండే ఆహారాలు కీలకమైనప్పటికీ, కొన్ని పండ్లు కూడా ఐరన్, విటమిన్ సి మెరుగైన రక్త ఆరోగ్యానికి తోడ్పడే ఇతర పోషకాలను అందించడం ద్వారా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సహజంగా హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడే ఏడు పండ్లు ఇవే.

బీపీని అదుపులో ఉంచే 'సూపర్ ఫుడ్' - మార్కెట్?లో తక్కువ ధరకే అందరికీ అందుబాటులో

'బీపీ' కంట్రోల్?లో ఉండాలా? - ప్లేట్?లో ఈ ఆకుకూర ఉండాల్సిందే అంటున్న నిపుణులు!



'బీపీ' చిన్న సమస్యేం కాదు, చాపకింద నీరులా వ్యాపిస్తూ ప్రస్తుతం చిన్న వయసు వాళ్లనీ ఇబ్బంది పెడుతోంది. తీవ్రమైన గుండెజబ్బులకూ కారణం అవుతోంది. ఈ క్రమంలోనే చాలా మంది బీపీని అదుపులో ఉంచుకునేందుకు తమ రోజువారీ డైట్?లో అనేక మార్పులు చేసుకుంటుంటారు. అందులో భాగంగానే ఎక్కువ మంది రక్తపోటు నియంత్రణ అనగానే ఉప్పు, పచ్చళ్లు, చిరుతిళ్లను తగ్గించేస్తుంటారు. అయితే, ఇవి తగ్గించడమే మాత్రమే కాదు ఏవి తినాలో తెలుసుకోవడం కూడా ముఖ్యం.ఈ క్రమంలోనే కొన్ని తినదగిన ఆహారాలను డైట్?లో చేర్చుకుంటుంటారు. అందులో బీట్?రూట్?, నిండు గింజధాన్యాలు, అరటిపండు, చేపలు, వెల్లుల్లి, పప్పులు వంటివి చాలానే ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా బీపీని అదుపులో ఉంచడానికి తోడ్పడే మరో 'సూపర్ ఫుడ్' ఉందని చెబుతున్నారు. పైగా ఇది మార్కెట్?లో చవకగా లభిస్తూ అందరికీ అందుబాటు ధరలోనే ఉంటుంది. ఇంతకీ, బీపీని కంట్రోల్?లో ఉంచే ఈ అద్భుతమైన ఆహారం ఏంటి? దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు చూద్దాం.ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అందరికీ తెలిసిన విషయమే. వీటిల్లో ఒకటైన 'పాలకూర'తో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. చవకగా, తేలికగా అందుబాటులో ఉండే ఇది 'రక్తపోటు' తగ్గటానికి గణనీయంగా తోడ్పడుతుందంటున్నారు. ముఖ్యంగా దీనిలో ఉండే పీచు, అత్యవసర ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. పలు పరిశోధనల్లో కూడా ఈ విషయం వెల్లడైందని చెబుతున్నారు.

పొటాషియం మేలు :


సోడియం(ఉప్పు) ప్రభావానికి అడ్డుకట్ట వేసే అద్భుతమైన సహజ ప్రత్యామ్నాయం పొటాషియం. ఇది పాలకూరలో పుష్కలంగా ఉంటుంది. వంద గ్రాముల పాలకూరతో 558 మి.గ్రా. పొటాషియం అందుతుంది. మూత్రం ద్వారా సోడియాన్ని బయటకు పంపడానికి కిడ్నీలకు హెల్ప్ చేస్తుంది. రక్తనాళాల గోడలు విప్పారేలా కూడా చూస్తుంది. రక్తనాళాల గోడలు విప్పారితే లోపల పీడనమూ పడిపోతుందంటున్నారు నిపుణులు. ఇలా రెండు విధాలా మేలు చేస్తుందని చెబుతున్నారు. అయితే, పాలకూరను సలాడ్ రూపంలో కాకుండా ఉడికించి తినటం మంచిదని సూచిస్తున్నారు. ఈవిధంగా తీసుకోవడం వల్ల పొటాషియం మోతాదు ఇంకాస్త పెరుగుతుందంటున్నారు. అయితే కిడ్నీ జబ్బు బాధితులు పాలకూరను తీసుకునే విషయంలో కాస్త అప్రమత్తంగా ఉండటం మంచిదంటున్నారు. ఎందుకంటే అప్పటికే వీరి రక్తంలో అప్పటికే పొటాషియం అధికంగా ఉంటుంది. అదేవిధంగా, పొటాషియం మోతాదును పెంచే మందులు వేసుకునేవారు కూడా ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు. ఇలాంటివారు డాక్టర్ సలహా మేరకే పాలకూరను తీసుకోవాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.'గుండె' ఆరోగ్యం మీ నిద్ర టైమింగ్?లోనే ఉంది! - ఇదే సరైన సమయమంటున్న నిపుణులు!

నైట్రేట్స్?తో చాలా ప్రయోజనం :

కూరగాయలతో సహజంగా లభించే నైట్రేట్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటి విషయంలో పాలకూరను స్పెషల్?గా చెప్పుకోవాలి. 100 గ్రాముల పాలకూరలో సుమారు 250 మి.గ్రా. నుంచి 741 మి.గ్రా. నైట్రేట్లు ఉంటాయని చెబుతున్నారు. దీన్ని తిన్నప్పుడు నోట్లోని బ్యాక్టీరియా నైట్రేట్లను నైట్రైట్స్‌గా మారుస్తాయి. వీటిని శరీరం నైట్రిక్ ఆక్సైడ్‌గా మార్చుకుంటుందంటున్నారు. ఇది రక్తనాళాల గోడల్లోని మృదువైన కండరాలను వదులయ్యేలా చేస్తుంది. దాంతో రక్తనాళాలు విప్పారి, రక్తం సాఫీగా ప్రసరిస్తుంది. ఫలితంగా రక్తపోటు తగ్గుతుందని చెబుతున్నారు.

'గుండె' ఆరోగ్యం మీ నిద్ర టైమింగ్?లోనే ఉంది! - ఇదే సరైన సమయమంటున్న నిపుణులు!

ఏ టైమ్?లో నిద్రపోతే గుండె ఆరోగ్యానికి మంచిది? - పరిశోధనలు ఏం చెబుతున్నాయి?



ఆరోగ్యకరమైన జీవనశైలికి సరైన నిద్ర, పోషకాహారం ఒకే నాణేనికి ఉన్న రెండు ముఖాల లాంటివి. మనం హెల్తీగా ఉండటానికి మంచి ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో, అంతే సమానంగా ప్రశాంతమైన నిద్ర కూడా అవసరమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నిద్ర సరిగ్గా పోకపోయినట్లయితే గుండెకు సంబంధిన ఆరోగ్యసమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఎంతసేపు నిద్రపోతున్నాం అనే దానితో పాటు నిద్రపోయే సమయం కూడా చాలా ఇంపార్టెంట్ అని సూచిస్తున్నారు. ఇంతకీ, ఏ సమయంలో నిద్రపోతే గుండె ఆరోగ్యానికి మంచిది? గుడ్ హెల్త్ కోసం రోజుకు ఎన్ని గంటలు నిద్రపోవాలి?? వంటి వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.నిద్ర అనేది మన ఆరోగ్యానికి ఒక రక్షణ కవచం లాంటిది. ప్రతి ఒక్కరూ తగినంత నిద్రపోయే ఎలాంటి ఆరోగ్య సమస్యలు దరిచేరవు. కానీ, ఎప్పుడైతే ఆ నిద్ర సమయం తగ్గుతుందో, అప్పుడే శరీరంలో అనారోగ్య సమస్యలు మొదలవుతాయి. సాధారణంగా ఒక మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఆరు నుంచి ఎనిమిది గంటల నిద్రపోవాలని సూచిస్తుంటారు వైద్య నిపుణులు. ఒకవేళ అంతకంటే తక్కువ సమయం నిద్రపోతే మాత్రం ఆరోగ్యపరంగా చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని సలహా ఇస్తుంటారు. ముఖ్యంగా నిద్రలేమి గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందంటున్నారు.

గుండె ఆరోగ్యానికి నిద్ర ముఖ్యం :

తగినంత సమయం నిద్రపోకపోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు ప్రముఖ కార్డియాలజిస్టు ఎం.ఎస్?.ఎస్. ముఖర్జీ. చాలా మంది నిద్రను నిర్లక్ష్యం చేస్తుండటం వల్ల గుండెకు సంబంధించిన వ్యాధుల బాధితులుగా మారుతున్నారంటున్నారు. నిద్ర సరిగ్గా పోనట్లయితే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని పలు అధ్యయనాల్లో వెల్లడైందని చెబుతున్నారు.చిన్న వయసులోనే 'తెల్ల జుట్టు' వస్తోందా? - ఈ మార్పులే 'కారణం' కావొచ్చంటున్న నిపుణులు!

6-8 గంటల నిద్ర తప్పనిసరి :

6 గంటల కన్నా తక్కువ, 8 గంటల కన్నా ఎక్కువ నిద్రపోయే వారికి గుండె సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే, ఎన్ని గంటలు నిద్ర అనే ప్రాతిపదికన కాకుండా ఏ సమయంలో నిద్రకు ఉపక్రమిస్తున్నారు అనే దాని మీద కూడా పలు పరిశోధనలు జరిగాయని చెబుతున్నారు డాక్టర్ ఎం.ఎస్?.ఎస్. ముఖర్జీ.వీటిల్లో ఒక అధ్యయనాన్ని పరిశీలిస్తే, రాత్రి 10 గంటల నుంచి 11 గంటల ప్రాంతంలో నిద్రపోయే వారిలో గుండె సంబంధిత సమస్యలు తక్కువగా వస్తున్నాయి. ఆ తర్వాత నిద్రపోయే వారిలో గుండె సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు ఈ అధ్యయనం చెబుతుందని ప్రముఖ కార్డియాలజిస్టు ఎంఎస్?ఎస్. ముఖర్జీ వివరిస్తున్నారు. ఇలా నిద్రించే సమయం తక్కువగా ఉన్నా, లేదంటే సమయానికి నిద్రపోకపోయినా గుండె సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.నిద్రలేమి ముప్పు నుంచి తప్పించుకోవాలంటే సరైన సమయానికి పడుకోవడం, తగినన్ని గంటలు నిద్రపోవడం ఎంతో కీలకమని సూచిస్తున్నారు ప్రముఖ కార్డియాలజిస్టు ఎం.ఎస్?.ఎస్. ముఖర్జీ. ఇక ప్రస్తుత రోజుల్లో చాలా మంది పిల్లలు, పెద్దలు రాత్రి వేళల్లో మొబైల్స్, టీవీల స్క్రీన్లకు అతుక్కుపోవడం వల్లే నిద్రలేమి సమస్యను కొనితెచ్చుకుంటున్నారంటున్నారు. ఈ అలవాటును మార్చుకుని, పడుకునే ముందు స్క్రీన్ టైమింగ్?ను తగ్గించుకుంటే ఈ సమస్య నుంచి బయటపడవచ్చని వైద్యులు సలహా ఇస్తున్నారు. ప్రశాంతమైన, సరైన నిద్ర వల్ల మానసిక ఒత్తిడి దూరం అవ్వడమే కాకుండా, ఇతర ఆరోగ్యపరమైన ఇబ్బందులూ దరిచేరవని చెబుతున్నారు.

ఆయుర్వేదం వేడి చేస్తుందా?

భారతీయ వైద్యమైన ఆయుర్వేదం ఎన్నో వేల ఏండ్ల నుంచి ఈ దేశంలో వాడుకలో ఉంది. అత్యంత ప్రజాదరణ పొందింది. బ్రిటిష్ వారు మన దేశానికి వచ్చేవరకు ఇదొక ఘనమైన వైద్యం. భారతీయులంతా ఆయుర్వేద మందులు వాడి తమ రోగాలను తగ్గించుకునేవారు. వైద్యులు తాళపత్రాలలో, ఇంటి పెద్దలు దీనిని గృహవైద్యంగా ఉపయోగించేవారు. కానీ బ్రిటిష్ పాలకులు మన దేశానికి అల్లోపతి వైద్యాన్ని తీసుకువచ్చారు.



భారతీయ వైద్యమైన ఆయుర్వేదం ఎన్నో వేల ఏండ్ల నుంచి ఈ దేశంలో వాడుకలో ఉంది. అత్యంత ప్రజాదరణ పొందింది. బ్రిటిష్ వారు మన దేశానికి వచ్చేవరకు ఇదొక ఘనమైన వైద్యం. భారతీయులంతా ఆయుర్వేద మందులు వాడి తమ రోగాలను తగ్గించుకునేవారు. వైద్యులు తాళపత్రాలలో, ఇంటి పెద్దలు దీనిని గృహవైద్యంగా ఉపయోగించేవారు. కానీ బ్రిటిష్ పాలకులు మన దేశానికి అల్లోపతి వైద్యాన్ని తీసుకువచ్చారు. వారి సామ్రాజ్య విస్తరణలో భాగంగా ఇంగ్లిష్ వైద్యాన్ని ప్రజలలోకి తీసుకువచ్చారు. అందుకోసం ఏకంగా పట్టణాలలో మిషనరీ హాస్పిటల్స్‌నే ప్రారంభించారు. వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆయుర్వేదానికి ఆదరణ తగ్గకపోవడంతో... రకరకాల కుయుక్తులు పన్నారు. అందులో భాగంగానే.. ఆయుర్వేద మందులు వాడితే వేడి చేస్తాయనే గోబెల్స్ ప్రచారం చేయడం ప్రారంభించారు.ఆయుర్వేద మందులు వాడితే వేడిచేస్తాయని భావించిన ప్రజలు.. అప్పటినుంచి క్రమంగా ఆయుర్వేద మందుల స్థానంలో అల్లోపతి మందులు వాడటం ప్రారంభించారు. బ్రిటిష్ వాళ్లు ఆ రోజుల్లో ప్రారంభించిన దుష్ప్రచారం ఇప్పటికీ అలానే కొనసాగుతుండటం దురదృష్టకరం. 18వ శతాబ్దం తొలినాళ్లలో ట్రయల్ అండ్ ఎర్రర్ పద్ధతిలో అల్లోపతి వైద్యంలో కెమికల్ పొడులు, టించర్లు, వాటికి తాయారు చేసే ద్రావకాలు, చూర్ణాలు లాంటి మందులెన్నో ఇచ్చేవారు. వీళ్లు రసవాదానికి సంబంధించిన పాదరసము, సీసంలాంటి లోహాలను పరిశుభ్ర పరచకుండా చికిత్సలో భాగంగా వాడేవారు. దీనివల్ల విపరీతమైన వేడిచేసి ఒళ్లంతా దద్దుర్లు, మందుల తాలూకు వాసనలు, చెమటలు పట్టడం, కండ్లు తిరగడం, నాడీ తగ్గిపోవడం లాంటి సైడ్ ఎఫెక్ట్‌లు వచ్చేవి. అయితే శాస్త్రీయ స్పృహ పెరిగేకొద్ది వాళ్లు కొత్త సింథటిక్ మందులను వెలుగులోకి తెచ్చారు. వాళ్ల ఔషధాల లోపభూయిష్టమైన అంశాలను అప్పటికే అభివృద్ధి చెందిన ఆయుర్వేద ఔషధాలను కించ పరచాలనే దురుద్దేశంతో తకువ చేయడం మొదలుపెట్టారు. లోపభూయిష్టమైన వాళ్ల ఔషధాల పనితీరును, వేడిచేసే తత్వాన్ని ఆయుర్వేదానికి అంటకట్టారు.ప్రపంచమంతా రెండు వందల ఏండ్ల క్రితం వరకు అందరూ ఆయుర్వేదమే వాడారు. చరిత్ర కారులు కానీ, ట్రావెలాక్స్ రాసిన అన్వేషికులైన మార్కోపోలో, అబ్దుల్ రజాక్, అల్ బెరూని ఫాహియన్, హుయాంగ్ సాంగ్, ఫ్లీని లాంటి యాత్రికులు భారత్ వచ్చినప్పుడు ఆయుర్వేదమే వాడారు. వీళ్లు ఎవరూ పుస్తకాలలో రాయలేదు. 500 ఏండ్ల నుంచి భారతదేశ సుగంధద్రవ్యాల కోసం పశ్చిమ సముద్రాలపై వచ్చిన యూరోపియన్ వర్తకులు భారతదేశంలో ఆయుర్వేదమే వాడారు. అది అలాగే 18వ శతాబ్దం వరకు నిరాఘాటంగా కొనసాగింది. చివరి మొగల్ చక్రవర్తి భగందర (ఫిస్టులా) చిదమడం వల్ల పెద్ద సర్జరీ చేసినట్లు, బెంగాల్‌పై కప్పం తీసుకునే హక్కును కంపెనీ పాలకులకు అప్ప చెప్పారు. ఇప్పుడు అప్పుడు ఫిష్టులాకు అద్భుత వైద్యం చేసేవాళ్లు ఆయుర్వేద వైద్యులే.మిరియాలు, యాలకులు, దాల్చిన చెక్క, షాజీరా, జాజికాయ, జాపత్రి, లవంగాలు, పిప్పళ్లు, బిరియాని ఆకులు, మరాఠీ మొగ్గ లాంటి మన సుగంధ ద్రవ్యాల కోసం బంగారం ఇచ్చి ఎగపడ్డారు. మనందరికి తెలిసి ఇవన్నీ వేడిచేసే పదార్థాలే కదా. వీటితో తయారైన బిర్యానీలు లొట్టలేసుకుంటూ తింటాం. ఈ పదార్థాల వల్ల యూరోపియన్ ఆహారం పాడవకుండా ఉంటుంది. దీనివల్ల లాభమే తప్ప నష్టం లేదు. మరి ఇలాంటి సుగంధ ద్రవ్యాలలోని కొన్ని పదార్థాలు ఆయుర్వేద ఔషధాలలో తకువ మోతాదులో వాటడం జరుగుతుంది. శీతాఫలాది చూర్ణం, తలీసాది చూర్ణం, అగస్త్య రసాయనం, పిప్పరి ఆసవం లాంటి ఔషధాలు జలుబు, ఎలర్జీలు, ఆయాసం, తుమ్ములు ఇతరత్రా శ్వాసకోశ వ్యాధులలో వాడతారు. ఇవన్నీ చాలా తీక్షణంగా, అద్భుతంగా పనిచేస్తాయి. ఎక్కువగా వేడిచేసిన దాఖలాలు ఎన్నడూ లేవు.కొండదొరల వైద్యాలు, పసరు వైద్యాలు, వట్టికారం అన్నంతో వెల్లుల్లి ముద్దలు తినిపించే నాటు వైద్యాలు ఆయుర్వేద వైద్యం కాదు. ఆయుర్వేద వైద్యం అంటే చదువుకొని అనుభవం సంపాదించి, శాస్త్రీయ పద్ధతిలో ప్రాక్టీస్ చేసే ఒక అద్భుతమైన వైద్యశాస్త్రం. అనేకానేక దుష్ప్రచారాలు నమ్మడం వల్ల ప్రజలు మంచి ఆయుర్వేద వైద్యాన్ని పొందలేకపోతున్నారు. ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకుంటే మేలు. దీనివల్ల ఇప్పుడు అనుభవిస్తున్న ఎన్నో దీర్ఘకాలిక రోగాలు అత్యంత చౌకగా, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మంచి వైద్యం పొందవచ్చు.

'దురంధర్' ఫీమేల్ వెర్షన్ 3000 కోట్లు తెచ్చేస్తుందట!

సినీ పరిశ్రమలో నటీమణుల విషయంలో వివక్ష ఉందనే ఆరోపణలు నిన్న మొన్నటివి కావు. మేల్ స్టార్స్‌తో పోలిస్తే వారికి దక్కే సౌకర్యాలు, పారితోషికాలు, సినిమాల బడ్జెట్లు చాలా పరిమితంగా ఉంటాయనేది కాదనలేని వాస్తవం. థియేటర్లకు ప్రేక్షకులను రప్పించే సత్తా కేవలం స్టార్ హీరోలకు మాత్రమే ఉందనే సాంప్రదాయ భావనలో మేకర్స్ ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిస్థితి మారాలని, మహిళా నటులకు కూడా సరైన గుర్తింపు, సమానమైన ప్రాధాన్యత దక్కాలని సినీ రంగంలోని పలువురు కథానాయికలు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే బాలీవుడ్ స్టార్ నటి కృతి సనన్ లేవనెత్తిన ఒక ఆలోచన ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పఠాన్, ధురంధర్ వంటి భారీ బడ్జెట్ యాక్షన్ సినిమాలను మహిళా ప్రధాన పాత్రలతో తెరకెక్కించినా ప్రేక్షకులు ఆదరిస్తారని ధైర్యంగా వ్యాఖ్యానించారు. నిర్మాతలు కాస్త తెగించి మగ నటులతో తీసే చిత్రాలకు సమానంగా బడ్జెట్, క్వాలిటీ మేకింగ్, భారీ ప్రమోషన్లు కేటాయిస్తే.. మహిళా నటీమణులు కూడా భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్లను తమ భుజస్కంధాలపై విజయవంతంగా నడిపించగలరని కృతి అభిప్రాయ పడ్డారు. నాయికా ప్రధాన చిత్రాలపై పరిశ్రమ చూపిస్తున్న బడ్జెట్ వ్యత్యాసాన్ని ఈ వ్యాఖ్యలు ప్రముఖంగా ఎత్తిచూపు తున్నాయి. సాధారణంగా భారీ విజువల్ ఎఫెక్ట్స్, పవర్ ఫుల్ యాక్షన్ కొరియోగ్రఫీ, ప్రైమ్ థియేట్రికల్ రిలీజ్ వంటివి ఎక్కువగా స్టార్ హీరోల చిత్రాలకే దక్కుతుంటాయి. నాయికా ప్రాధాన్యత ఉన్న సినిమాలకు తక్కువ బడ్జెట్లు కేటాయించడం వల్ల అవి విజువల్ ప్రమాణాల్లో వెనుకబడిపోతున్నాయనే అభిప్రాయం ఉంది. మగ హీరోలతో సమానమైన కాన్వాస్ ఇస్తే మహిళా నటులు కూడా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి విజయం సాధించగలరని కృతి ధీమా వ్యక్తం చేశారు. అయితే మహిళా ప్రాధా న్యత ఉన్న యాక్షన్ సినిమాల బాక్సాఫీస్ ఫలితాలు పరిశ్రమకు కొత్త సవాళ్లను విసురుతున్నాయి. రాజీ, క్రూ, స్త్రీ, స్త్రీ 2 వంటి చిత్రాలు కమర్షియల్‌గా సంచలన విజయాలు సాధించినా.. ఇటీవల ఆలియా భట్, శార్వరి నటించిన అత్యంత భారీ బడ్జెట్ యాక్షన్ చిత్రం -అల్ఫా- బాక్సాఫీస్ వద్ద ఘోరంగా నిరాశపరిచింది. -అల్ఫా- చేదు అనుభవం కళ్లముందే ఉన్నప్పటికీ కృతి సనన్ ఈ స్థాయిలో మాట్లాడటం గమనార్హం. మగ హీరోల సినిమాలు వరుసగా విఫలమైనా నిర్మాతలు వారిపై మళ్లీ మళ్లీ వందల కోట్లు పెడతారని, అదే మహిళా చిత్రాలు ఒక్కటి పరాజయం పాలైనా వెంటనే బడ్జెట్లకు కోతలు విధిస్తారని సినీ విశ్లేష కులు అభిప్రాయపడుతున్నారు. అయితే -దురంధర్- ఫీమేల్ వెర్షన్ 3000 కోట్లు తెచ్చేస్తుందా? అంటూ కూడా కొందరు నెట జనులు కృతిని ఎదురు ప్రశ్నించడం ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. ఏదేమైనా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిలదొక్కుకోవాలంటే పరిశ్రమలో నిలకడైన నమ్మకం, ధైర్యమైన పెట్టుబడులు చాలా అవసరం. కేవలం ఒకరిద్దరి ప్రయ త్నంగా కాకుండా మంచి కథలు, అంతర్జాతీయ స్థాయి స్టంట్ కొరియోగ్రఫీ, భారీ విజువల్స్‌తో సినిమాలను రూ పొందించి నప్పుడే మహిళా యాక్షన్ చిత్రాలకు సరైన మార్కెట్ ఏర్పడుతుంది. నిర్మాతలు కృతి సనన్ చెప్పినట్లుగా రిస్క్ తీసుకుని ధైర్యమైన నిర్ణయాలు ముందుకు తీసుకెళ్తే.. మునుముందు భారతీయ సినిమాలో ఒక కొత్త శకం ప్రారంభమయ్యే అవకాశం ఉంది.



మాల్దీవుల్లో 'దురంధర్' బ్యూటీ పార్టీలతో చిలౌట్

సారా అర్జున్ పరిచయం అవసరం లేదు. బాల నటిగా కెరీర్ ప్రారంభించి, ఇప్పుడు హీరోయిన్ గాను రాణిస్తోంది. దురంధర్, దురంధర్ 2 చిత్రాల్లో అద్భుత నటనతో కట్టి పడేసిన సారా, కెరీర్ పరంగా వడి వడిగా అడుగులు వేస్తోంది. కొద్దిరోజులుగా ఈ అమ్మడు రామ్ చరణ్- సుకుమార్ కాంబినేషన్ లో సెట్స్ పైకి వెళుతున్న ఆర్.సి17లో నటిస్తోందంటూ ప్రచారం సాగుతోంది. కానీ దీనికి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. మరోవైపు సారా ఒంటరి దీవుల్లో ఫ్యామిలీతో వెకేషన్ ని ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అంతర్జాలంలోకి వచ్చాయి. మాల్దీవుల అందాల నడుమ నీలిసముద్ర తీరాన సారా అర్జున్ చేసిన సందడి సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. మాల్దీవుల్లోని ప్లే వేల్ అనే లొకేషన్ ట్యాగ్‌లతో సారా షేర్ చేసిన ఈ ట్రిప్ ఫోటోలు, మోక్ టైల్ పార్టీ వైబ్స్ నెటిజన్ల దృష్టిని విశేషంగా ఆకర్షించాయి. నీలి సముద్ర తీరంలో సూర్యకాంతి వెలుగులు.. వేవీ హెయిర్.. పసుపు రంగు డ్రెస్‌లో సారా డిఫరెంట్ లుక్స్ చూసి అభిమానులు మైమరచిపోతున్నారు. ఇన్‌స్టాగ్రామ్ కామెంట్ సెక్షన్‌లో అభిమానులు తన అందాన్ని -మోవానా-.. -ఐలాండ్ ప్రిన్సెస్-, -డిస్నీ ప్రిన్సెస్- అని అభివర్ణిస్తూ ప్రశంసల వర్షం కురిపించారు. సారా పోస్ట్ చేసిన ప్రశాంతమైన బీచ్ క్లిప్పింగ్స్, మాల్దీవుల రిసార్ట్ వైబ్స్ చూసిన కొందరు నెటిజన్లు సరదాగా కవితలు అల్లుతూ మెసేజ్‌లు షేర్ చేస్తున్నారు. బాలనటిగా తెలుగు, తమిళ, హిందీ ప్రేక్షకులకు దగ్గరైన ఈ చిన్నారి.. ఇప్పుడు కళ్లు చెదిరే మోడ్రన్ లుక్‌తో సోషల్ మీడియాలో సరికొత్త గ్లామర్ సెన్సేషన్‌గా మారింది. ప్రఖ్యాత దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ -ధురంధర్- సిరీస్‌లో రణ్‌వీర్ సింగ్ సరసన యాలీనా జమాలీ అనే కీలక పాత్రలో మెప్పించింది. ఈ సిరీస్ భారతీయ చలనచిత్ర పరిశ్రమలో మునుపెన్నడూ లేనంత పెద్ద విజయం సాధించింది.




బాలనటి నుంచి ఏకంగా పాన్-ఇండియా రేంజ్ బిగ్ ప్రాజెక్ట్స్‌లో లీడ్ రోల్స్ దక్కించుకోవడంతో సారా ఇమేజ్ గ్రాఫ్ వేగంగా పెరిగింది. ప్రస్తుతం సారా అర్జున్ నటిస్తున్న తదుపరి చిత్రాల వివరాల్లోకి వెళితే.. యుఫోరియా అనే సినిమాతో తెలుగు చిత్రసీమలో నాయికగా ప్రవేశించినా.. దురంధర్ ఫ్రాంచైజీతో సంచలనాలు నమోదు చేసినా కానీ.. సారా కెరీర్ పరంగా ఆచితూచి అడుగులు వేస్తోంది. ఆర్.సి 17లో తన పాత్ర కన్ఫామ్ అయిందా లేదా? అనేది తేలాల్సి ఉంది. వీటితో పాటు, దర్శకుడు ఎ.ఎల్. విజయ్‌తో రీ-యూనియన్ ప్రాజెక్ట్ కూడా పరిశ్రమలో చర్చగా మారింది.





వండర్ ఉమెన్‌గా ఖుషీ కపూర్.. హాలోవీన్ లుక్ అదుర్స్!



బాలీవుడ్ యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ ఖుషీ కపూర్ సోషల్ మీడియాలో ఎప్పుడూ తనదైన స్టైలిష్ ఫొటోషూట్‌లతో కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతుంటుంది. తాజాగా హాలోవీన్ పండుగను పురస్కరించుకుని ఈ భామ చేసిన స్పెషల్ కాస్ట్యూమ్ ఫొటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. క్లాసిక్ క్యారెక్టర్ 'వండర్ ఉమెన్' అవతారంలో మెరిసిపోయిన ఖుషీ, ఏకంగా ఒక రియల్ టాయ్ బాక్స్‌లో డాల్‌లా నిలబడి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ గ్లామరస్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. కలెక్టర్స్ ఎడిషన్ డాల్‌లా క్యూట్ లుక్: ఈ హాల్లోవీన్ కోసం ఖుషీ కపూర్ కామిక్ బుక్ సూపర్ హీరో 'వండర్ ఉమెన్' కాస్ట్యూమ్‌ను ఎంచుకుంది. రెడ్ కలర్ కోర్సెట్ టాప్‌పై గోల్డెన్ ఈగల్ ఎంబ్లమ్, తెల్లటి నక్షత్రాలున్న బ్లూ షార్ట్స్, చేతులకు గోల్డ్ ఆర్మ్ కఫ్స్ మరియు తలపై ఐకానిక్ గోల్డెన్ టియారా ధరించి పర్ఫెక్ట్ లుక్‌లో మెరిసింది. ఇక కేవలం డ్రెస్ మాత్రమే కాకుండా, "వండర్ ఉమెన్ కలెక్టర్స్ ఎడిషన్ డాల్" బాక్స్‌లా డిజైన్ చేసిన లైఫ్ సైజ్ రెట్రో బాక్స్‌లో బొమ్మలా నిలబడి ఫొటోలకు ఫోజులిచ్చింది. "ప్రపంచాన్ని కాపాడుతున్నా.. కానీ ఫ్యాషన్‌తో: తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ ఫొటోలను షేర్ చేస్తూ.. "హ్యాపీ హాల్లోవీన్ సేవింగ్ ది వరల్డ్ కానీ ఫ్యాషన్‌గా" అంటూ ఫన్నీ క్యాప్షన్ జోడించింది. కలర్ ఫుల్ టాయ్ బాక్స్ ప్రాప్‌తో, అచ్చం ప్యాకింగ్ చేసిన బొమ్మలా ఖుషీ ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్లు ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక నెటిజన్లు, సినీ సెలబ్రిటీలు ఈ క్రియేటివ్ అండ్ ఫ్యాషనబుల్ హవీన్ లుక్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ది ఆర్చీస్'తో అద్భుత అరంగేట్రం: ఖుషీ కపూర్ సినీ ప్రయాణం విషయానికి వస్తే, జోయా అక్తర్ దర్శకత్వంలో వచ్చిన 'ది ఆర్చీస్' చిత్రం ద్వారా ఆమె డిజిటల్ అరంగేట్రం చేశారు. ప్రముఖ కామిక్ పుస్తకం ఆధారంగా తెరకెక్కిన ఈ యూత్‌ఫుల్ డ్రామాలో ఖుషీ తన నటన, గ్లామరస్ డ్యాన్స్, ఆకట్టుకునే స్క్రీన్ ప్రెజెన్స్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇక మొదటి సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుని సినీ వర్గాల దృష్టిని ఆకర్షించారు. శ్రీదేవి 'మామ్ 2' చిత్రంతో బిజీ: ప్రస్తుతం ఖుషీ కపూర్ తన తదుపరి ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. దివంగత ప్రముఖ నటి, ఖుషీ తల్లి అయిన శ్రీదేవి నటించిన మైల్‌స్టోన్ చిత్రం 'మామ్' కు సీక్వెల్‌గా వస్తున్న 'మామ్ 2'లో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. గిరీష్ కోహ్లీ దర్శకత్వంలో బోనీ కపూర్ నిర్మిస్తున్న ఈ ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ షూటింగ్ నోయిడా, గ్రీస్ వంటి ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. ఇందులో జిషు సేన్‌గుప్తా, కరిష్మా తన్నా కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇక మొత్తానికి చూస్తే, వెండితెరపై నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్న ఖుషీ కపూర్, ఫ్యాషన్ పరంగానూ అందరికంటే ఒక అడుగు ముందే ఉంటోంది. హాల్లోవీన్ వేడుకల్లో ఆమె వేసిన ఈ వండర్ ఉమెన్ టాయ్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది!వండర్ ఉమెన్‌గా ఖుషీ కపూర్.. హాలోవీన్ లుక్ అదుర్స్.









శ్రద్ధా కపూర్ ట్రెడిషనల్ లుక్ అదుర్స్.. ఆభరణాలే స్పెషల్ అట్రాక్షన్!

బాలీవుడ్ అందాల భామ శ్రద్ధా కపూర్ తన సహజమైన నవ్వుతో, ముచ్చటైన సంప్రదాయ లుక్స్‌తో ఎంతోమంది అభిమానుల హృదయాలను కొల్లగొడుతుంటారు. తాజాగా ఈ పండుగ వేడుకలో పర్పుల్ అండ్ మెజెంటా కాంబినేషన్‌లోని పట్టు చీరను ధరించి, నిండైన భారతీయ నారీమణిలా మెరిసిపోయారు. పద్ధతైన లుక్‌లో కనిపిస్తున్న శ్రద్ధా ధరించిన అవుట్‌ఫిట్, ఆభరణాల ప్రైస్ బ్రేక్‌డౌన్‌తో పాటు ఆమె నటిస్తున్న లేటెస్ట్ సినిమా విశేషాలు ఇప్పుడు సరళంగా చూద్దాం.. పర్పుల్ సిల్క్ శారీ అండ్ డిజైనర్ గాజులు: ఈ ట్రెడిషనల్ లుక్ కోసం శ్రద్ధా కపూర్ రాయల్ పర్పుల్ రంగులో ఉన్న పట్టు చీరను ఎంచుకున్నారు. ఈ చీరకు ఉన్న రిచ్ మెజెంటా కలర్ బార్డర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పర్పుల్ సిల్క్ శారీ అంచనా ధర సుమారు రూ. 25,000గా ఉంది. ఇక దీనికి తోడుగా చేతులకు ధరించిన 'గ్రీన్ ఆ గోల్డ్ బ్యాంగిల్స్ సెట్' రూ. 6,000 ఆమె సంప్రదాయ లుకికి మరింత శోభను తెచ్చిపెట్టింది. గోల్డ్ చోకర్ అండ్ ట్రెడిషనల్ ఆభరణాలు: ఈ చీరకు పర్‌ఫెక్ట్ మ్యాచ్ అయ్యేలా శ్రద్ధా క్లాసీగా ఉండే సాంప్రదాయ బంగారు ఆభరణాలను ధరించారు. మెడలో వేసుకున్న గోల్డ్-టోన్డ్ చోకర్ నెక్లెస్ అంచనా ధర రూ. 8,000 కాగా, ట్రెడిషనల్ గోల్డ్ జుంకా ఇయర్ రింగ్స్ ధర సుమారు రూ. 12,000గా ఉంది. అలాగే కాళ్లకు గోల్డ్ పట్టీలు రూ. 3,000 మరియు ఎంబెల్లిష్డ్ జుత్తీ ఫ్లాట్స్ రూ. 5,000 ధరించి ఎంతో పద్ధతిగా, దేవకన్యలా మెరిసిపోయారు. లావణి నృత్యం నేపథ్యంలో 'ఈథా' సినిమా: గ్లామర్ పాత్రలతోనే కాకుండా వైవిధ్యమైన కథలతో అలరించే శ్రద్ధా కపూర్, ఇప్పుడు మహారాష్ట్ర సంప్రదాయ నృత్యకళ లావణి నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఈథా' అనే బాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ లావణి కళాకారిణి విఠాబాయి భౌ మాంగ్ నారాయణ్‌గావ్కర్ జీవితం ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రద్ధా కళాకారులతో కలిసి వేసిన లావణి డాన్స్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. లక్ష్మణ్ ఉటేకార్ దర్శకత్వం.. నానా పటేకర్ కీలక పాత్ర: దర్శకుడు లక్ష్మణ్ ఉటేకార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని మద్దాక్ ఫిల్మ్స్ మరియు కత్పుత్లీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇందులో శ్రద్ధా 'ఈథా బాయి' పాత్రలో అలరించనుండగా, దివంగత నటుడు నానా పటేకర్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపిస్తున్నారు. ఇక ప్రభాస్ సరసన 'సాహో' సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన శ్రద్ధా, ఈ బయోపిక్ చిత్రంతో బాలీవుడ్‌లో మరో భారీ హిట్‌ను తన ఖాతాలో వేసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇక మొత్తానికి చూస్తే, ఎక్కువ హంగులు లేకుండానే నిండైన పట్టు చీర, సాంప్రదాయ ఆభరణాలతో శ్రద్ధా కపూర్ చూపించిన ఈ క్లాసీ ఎలిగంట్ లుక్ అందరినీ విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఒకవైపు సంప్రదాయ ఫ్యాషన్ సెన్స్‌తో అలరిస్తూనే, మరోవైపు 'ఈథా' వంటి వైవిధ్యమైన సినిమాలతో శ్రద్ధా బాలీవుడ్‌లో తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

డర్టీభామ మరో రెండు సౌత్ సినిమాల్లో!



దక్షిణాది చిత్రసీమలో ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్న నటి విద్యాబాలన్ తమిళ పరిశ్రమలో మోస్ట్ వాంటెడ్ ఆర్టిస్ట్‌గా మారిపోతున్నారు. ఇటీవల విడుదలైన సూపర్‌స్టార్ రజనీకాంత్ చిత్రం -జైలర్ 2-లో నటనతో ఆకట్టుకున్న సీనియర్ బ్యూటీ కి కోలీవుడ్ నుంచి వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న విద్య కోలీవుడ్‌లోని ప్రముఖ దర్శకులు ... అగ్ర కథానాయకుల ప్రాజెక్ట్‌లలో కీలక పాత్రలు దక్కించు కుంటూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారుతున్నారు. -జైలర్ 2- సాధించిన భారీ విజయం దర్టీభామ కెరీర్‌కు ఊహించని మైలేజ్‌ను అందించింది. ఆ చిత్రంలో విద్య కనిపించిన విధానం .. పాత్రలోని తీరు తెన్నులు తమిళ ప్రేక్షకులను మెప్పించాయి. పెద్ద బ్యానర్ల నుంచి వస్తున్న అవకాశాలను అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తూ కెరీర్‌కు ప్లస్ అయ్యే వైవిధ్యమైన పాత్రలను మాత్రమే విద్య ఎంపిక చేసు కుంటున్నారు. ఈ నేపథ్యంలోనే హిందీ దర్శకుడు ఆర్ బాల్కీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రత్యేక తమిళ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ూాఒజవతీఅంవఎవత్ ఆర్ బాల్కీ చిత్రాల్లో నటీనటుల పాత్రలు వినూత్నంగా, మానవీయ సంబంధాలకు అద్దం పట్టేలా ఉంటాయి. అలాంటి విలక్షణ దర్శకుడి క్రాఫ్ట్‌లో భాగం కావడం విద్యాబాలన్ నటనలో మరో కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తుందని చెప్పొచ్చు. ఇందులో విద్య పాత్రకు సంబంధించిన విషయాలను యూనిట్ గోప్యంగా ఉంచింది. అయితే ఈ సినిమా ద్వారా కోలీవుడ్‌లో విద్య స్థానం మరింత పటిష్టం కావడం ఖాయమని తెలుస్తోంది. అలాగే కోలీవుడ్ మీడియాలో విద్య తదుపరి ప్రాజెక్ట్‌లపై ఓ సంచలన ప్రచారం నడుస్తోంది. తమిళ ఇండస్ట్రీలో వరుస విజయాలతో దూసుకుపోతున్న స్టార్ హీరోలు కార్తీ .. శివకార్తికేయన్ కొత్త చిత్రాలలో కీలక పాత్రలో నటించేందుకు సంతకం చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇద్దరు హీరోలకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ మార్కెట్ ఉన్న నేపథ్యంలో ఈ సినిమాల్లో నటించేందుకు విద్య ఆసక్తిగా ఉందని తెలుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అధికారిక ప్రకటనలు త్వరలోనే రానున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రచారం గనుక నిజమైతే రాబోయే రోజుల్లో దర్టీభామ కోలీవుడ్‌లో బిజీయెస్ట్ నటిగా మారడం ఖాయం. ప్రస్తుతం విద్యా బాలన్ బాలీవుడ్ కెరీర్ ఏమంత బిజీగా లేదు. అవకాశాలు వస్తే సద్వినియోగం చేసుకుంటుంది. అలాగని ప్రాధాన్యత లేని పాత్రలకు ఒకే చెప్పడం లేదు. పాత్రల విషయంలో చాలా సెలక్టివ్ గా ఉంటుంది. ఏ సినిమా చేసినా? అందులో విద్య పాత్ర హైలైట్ గా ఉంటుందంటేనే కమిట్ అవుతుంది. లేదంటే నిర్మొహ మాటంగా నో చెబుతుంది.

Printed by M/s Sri Venkataramana Offset Printers Published by Syed Tajbaba on behalf of Syed Tajbaba,
Printed at Peddapalli and published at B-12 Ntpc Ramagundam,Editor SYED TAJBABA.